వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, నవంబరు 7, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఢిల్లీలో గాలి నాణ్యత మళ్లీ పేలవం

న్యూఢిల్లీ, నవంబర్ 6: రాజధాని ఢిల్లీ గాలి మళ్లీ విషమమవుతోంది. వాతావరణ మార్పులు, వాహన దుమ్ము, పారిశ్రామిక ఉద్గారాల ప్రభావంతో నగరంలో వాయు నాణ్యత తీవ్రమైన స్థాయికి పడిపోయిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ) ప్రకటించింది. గురువారం మొత్తం నగర ఏక్యూఐ 264గా నమోదై "వెరీ పూర్" కేటగిరీలోకి జారింది.



# బిహార్‌లో తొలి దశలో 64.66 శాతం పోలింగ్

### రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని రికార్డు స్థాయి ఓటింగ్.. మహిళా ఓటర్ల భారీ భాగస్వామ్యం

### ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

పట్నా, నవంబర్ 7: బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో ఓటర్ల ఉత్సాహం రికార్డులు బద్దలు కొట్టింది. ఎన్నికల సంఘం ప్రకారం, ఈ దశలో 64.66 శాతం పోలింగ్ నమోదై రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా నిలిచింది. 18 జిల్లాల్లోని 121 స్థానాల్లో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పండుగ వాతావరణంలో ఓటింగ్ సాగింది. మొత్తం 3.75 కోట్ల ఓటర్లలో సగం కంటే ఎక్కువ మంది తమ హక్కును వినియోగించారు. మహిళలు పెద్ద ఎత్తున

(మిగతా 2వ పేజీలో)



# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రతిష్టకు పరీక్ష: సీఎం రేవంత్

### ఈ ఉపఎన్నిక మా పార్టీ గౌరవానికి సంబంధించినది నిర్లక్ష్యం అస్సలు ఉండకూడదు

### ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలవాలి ప్రజలతో మా హామీలను మళ్లీ గుర్తు చేయాలి

### బీఆర్ఎస్, బీజేపీ వ్యాపింపజేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

### అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సర్వేలు మనకే అనుకూలంగా ఉన్నాయి.. విజయం ఖాయం



హైదరాబాద్, నవంబర్ 7: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పార్టీ ప్రతిష్టను నిర్ణయించే పరీక్షగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ ఎన్నికలో ఏ క్షణం కూడా అలసత్వం ప్రదర్శించకూడదని ఆయన మంత్రులు, కాంగ్రెస్ నేతలకు స్పష్టం చేశారు. తన నివాసంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులు, నియోజకవర్గ బాధ్యతలున్న నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి విడిగా చర్చించారు. ప్రతి ఓటరును చేరుకోవాలని, ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని ఆయన సూచించారు. "ఇది కేవలం స్థానిక పోటీ కాదు ు కాంగ్రెస్ పాలనకు నమ్మకాన్ని ప్రదర్శించే అవకాశం," అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ మరియు బీజేపీ వ్యాప్తి చేస్తున్న అపనిందలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. రెండు నెలల్లోనే రూ.200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం, రుణమాఫీ, మహిళా సంఘాల ఆర్థిక పథకాలు, సన్న బియ్యం పంపిణీ వంటి చర్యలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. "మన హామీలు మాటల్లో కాదు, పనుల్లో కనబడాలి. ప్రజలు మనం చేసినదాన్ని గుర్తించాలి," అని సీఎం రేవంత్ అన్నారు. వివిధ సంస్థల సర్వేలు, నిఘా నివేదికలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని

(మిగతా 2వ పేజీలో)



## చొరబాటుదారులపై అనవసర మమకారంతో కాంగ్రెస్-ఆర్జేడీ

### ఓటు బ్యాంకు కోసం సంప్రదాయాలను అవమానిస్తున్నారంటూ విమర్శ

### అభివృద్ధి బిహార్‌లో కనిపించే స్థాయికి చేరిందని వ్యాఖ్య

### "ఎన్డీయే మళ్లీ రావాలంటే ప్రజలు ఆలోచించి ఓటేయాలి": మోదీ పిలుపు

### ప్రతిపక్షాల అవినీతి, కుటుంబాధార రాజకీయాలపై ఘాటైన వ్యాఖ్యలు

భాగల్పూర్, నవంబర్ 7: బిహార్‌లో ఎన్నికల ప్రచారం వేడెక్కిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి దేశ భద్రత కంటే చొరబాటుదారుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆయన ఆరోపించారు. బిహార్‌లోని భాగల్పూర్, అరారియా జిల్లాల్లో గురువారం జరిగిన సభల్లో మోదీ మాట్లాడుతూ, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సంప్రదాయాలను త్యజిస్తున్నారని విమర్శించారు. అయోధ్య రామాలయాన్ని ఇప్పటివరకు దర్శించని నాయకులు నిశాద్‌రాజ్, మాత శబరి, మహర్షి వాల్మీకి వంటి పవిత్ర క్షేత్రాలను కూడా విస్మరించారని ఆయన తెలిపారు. విపక్షాలు వెనుకబడిన వర్గాల పట్ల ద్వేషభావంతో వ్యవహరిస్తున్నాయని మోదీ ఆరోపించారు. "జంగిల్‌రాజ్ పాలనలో బిహార్ వెనుకబడింది. ఆ కాలంలో అభివృద్ధి శూన్యంగా మారింది. నేడు రహదారులు, వంతెనలు, విద్యా సంస్థలు నిర్మాణమవుతున్నాయి. ఈ ప్రగతిని కొనసాగించాలంటే ఎన్డీయేను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి," అని ప్రధాని ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ, చొరబాటుదారుల సమస్య దేశ భద్రతకు పెద్ద సవాలుగా మారిందని హెచ్చరించారు. "వారిని ప్రోత్సహించడం ప్రజల పట్ల అన్యాయం. అక్రమంగా వచ్చినవారిని

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ పోటీలో మా గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి

### జూబ్లీహిల్స్‌లో ప్రజాభిప్రాయం పూర్తిగా మా వైపే ఉంది

### ఈ ఎన్నిక తీర్పు కాదు, కానీ బీజేపీ శక్తిని చూపిస్తుంది

### బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో మా పార్టీకి సంబంధం లేదు

### సీఎం రేవంత్ వ్యక్తిగత విమర్శలతో దిగజారారు

### హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం పెద్ద నిధులు ఇస్తోంది



హైదరాబాద్, నవంబర్ 7: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రజా మద్దతు పూర్తిగా బీజేపీ పక్షాన ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. ఈ పోటీని ప్రభుత్వంపై ప్రజా తీర్పుగా కాకుండా, పార్టీ బలాన్ని అంచనా వేసే సందర్భంగా చూడాలని ఆయన సూచించారు. తాజా ఎన్నికల్లో బీజేపీ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా పెరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో పరిమిత సీట్లు సాధించినప్పటికీ, లోక్‌సభలో సమాన శాతం స్థానాలు గెలిచామని గుర్తుచేశారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికలు ఆ రాజకీయ మార్పుకు ఉదాహరణలని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో భవిష్యత్తులో ఎటువంటి పొత్తు ఉండదని స్పష్టంచేస్తూ, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్‌ల మధ్య

(మిగతా 2వ పేజీలో)




## జూబ్లీహిల్స్‌లో బలగాలని దించండి: ఈసీకి బీఆర్ఎస్ విజ్ఞప్తి

### రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని విజ్ఞప్తి

### హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉందని ఫిర్యాదులో పేర్కొన్న బీఆర్ఎస్

### పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని వెల్లడి



## అరెస్ట్ చేస్తే కారణం నాకు రాతపూర్వకంగా చెప్పాలి: సుప్రీంకోర్టు

### ప్రతి అరెస్టుకూ రాతపూర్వక వివరాలు తప్పనిసరి -సర్వోన్నత న్యాయస్థానం

### నిందితునికి అర్థమయ్యే భాషలో వివరించడం కచ్చితమని స్పష్టం

### చట్టపర నిబంధనలు, నేరాల వివరాలు వెంటనే తెలియజేయాలి

### మౌఖికంగానైనా చెప్పకపోతే అరెస్టు చెల్లదని హెచ్చరిక

## కేటీఆర్ వలనే మాగంటి మృతి

### "గోపీనాథ్ తల్లి మాటలే చెబుతున్నా" కేంద్రమంత్రి బండి సంజయ్

### రేవంత్ రెడ్డి దమ్ముంటే సమగ్ర విచారణ జరిపించాలంటూ సవాల్

### సీఎం పదవి కోసం కేటీఆర్ ఏమైనా చేస్తారని విమర్శ

### కవితకు "తండ్రి బాగోగులు చూసుకో" అంటూ బండి సూచన

### రోడ్ షో అనుమతిపై వివాదం - చివరికి పోలీసులు ఓకే



హైదరాబాద్, నవంబర్ 7 : మాగంటి గోపీనాథ్ మరణానికి కేటీఆర్‌నే బాధ్యుడని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది గోపీనాథ్ తల్లి స్వయంగా చేసిన వ్యాఖ్యేనని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని బండి డిమాండ్ చేశారు. గురువారం రాత్రి బోరబండలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ, "కేసీఆర్ మూరు?డైతే ఆయన కుమారుడు మరింత మూరు?డు. సీఎం పదవి కోసం కేటీఆర్ ఏమైనా చేయగలడు" అని అన్నారు. తండ్రి పట్ల ప్రేమ చూపాలని ఎమ్మెల్సీ కవితకు సూచిస్తూ, "కవితక్కా అప్పుడప్పుడు తండ్రిని చూసుకుంటూ ఉండు" అని అన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఫామ్‌హౌస్ వరకు

(మిగతా 2వ పేజీలో)

## ఫిరాయింపు కేసులో ఎమ్మెల్యేల విచారణ

### పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ

### తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ విచారణకు హాజరు

### పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై న్యాయవాదుల ప్రశ్నల వర్షం

### తదుపరి విడతలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీల విచారణకు.

### ఈ నెల 12, 13న మిగతా ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్



హైదరాబాద్, నవంబర్ 7: బీఆర్ఎస్ నుంచి అధికార పార్టీకి మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పదిమంది ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గురువారం మలివిడత విచారణ ప్రారంభించారు. ఈ దశలో నలుగురు ఎమ్మెల్యేల కేసులు విచారణకు వచ్చాయి. తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ హాజరై తమ వాదనలను సమర్పించారు. పిటిషనర్లుగా ఉన్న

(మిగతా 2వ పేజీలో)

# మేడిగడ్డను వెంటనే పునరుద్ధరించండి, లేకపోతే బ్లాక్‌లిస్ట్ చేస్తాం: నీటిపారుదల శాఖ

**ఎల్ అండ్ టీ-పీఈఎస్ జాయింట్ వెంచర్‌కు ప్రభుత్వం తుది అల్టిమేటం**

**మరమ్మతులపై స్పందించకపోతే భవిష్యత్ టెండర్లలో నిషేధం**

**డిపాజిట్లు, పెండింగ్ బిల్లులు సైతం జప్తు చేస్తామని హెచ్చరిక**

**2023 అక్టోబర్‌లో కుంగిపోయిన 7వ బ్లాక్‌పై తీవ్ర ఆందోళన**

**5 నోటీసుల తరువాత కూడా చర్యలు తీసుకోకపోవడం పట్ల విమర్శ**



హైదరాబాద్, నవంబర్ 7: మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణలో ఆలస్యం చేసిన ఎల్ అండ్ టీ–పీఈఎస్ జాయింట్ వెంచర్‌పై రాష్ట్ర నీటిపారుదల శాఖ సీరియస్‌గా స్పందించింది. తక్షణమే మరమ్మతులు ప్రారంభించకపోతే సంస్థను బ్లాక్‌లిస్ట్ చేయడంతోపాటు భవిష్యత్ టెండర్లకు అనర్హం చేయాలని హెచ్చరిక జారీ చేసింది. అదనంగా సంస్థకు ప్రభుత్వం వద్ద ఉన్న డిపాజిట్లు, పెండింగ్ బిల్లులను జప్తు చేసే అవకాశముందని స్పష్టం చేసింది. రామగుండం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ నవంబర్ 3న ఈ మేరకు లేఖ రాసి, వారంలోగా స్పందించాలని ఆదేశించారు. 2023 అక్టోబర్ 21న బరాజ్‌లోని ఏడవ బ్లాక్ కుంగిపోవడం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. పునరుద్ధరణ చర్యల కోసం ప్రభుత్వం పదేపదే కోరినా స్పందన రాకపోవడం పట్ల అధికార యంత్రాంగం ఆగ్రహం వ్యక్తం చేసింది. 2016లో రూ. 2,591 కోట్ల అంచనాతో ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు, అదనపు పనుల కారణంగా రూ. 4,613 కోట్లకు పెరిగింది. 24 నెలల గడువులో పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ పనులు నిలిచిపోయాయి. ఇంతవరకు ఐదు నోటీసులు ఇచ్చినా ఎల్ అండ్ టీ స్పందించలేదని, అదనపు పనులు పూర్తి చేయకుండానే వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ తీసుకున్న సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అధికారులు విమర్శించారు. అనుభవం కోసం మాత్రమే జారీ చేసిన సర్టిఫికెట్‌ను స్వీయ రక్షణగా చూపడం అన్యాయమని లేఖలో పేర్కొన్నారు. "ప్రాజెక్టు పునరుద్ధరణ వ్యయం, నష్టాలను కంపెనీ నుంచే రికవరీ చేస్తాం," అని నీటిపారుదల శాఖ స్పష్టంచేసింది.

# కేటీఆర్ వలనే మాగంటి మృతి



పరిమితం చేసినవారు తామేనని గుర్తుచేశారు. అలాగే, రేవంత్ రెడ్డిపై కూడా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. "రాష్ట్రంలో ఏనుగు తినే వాడు పోయి, పీనుగులు పీక్క తినే వాడు వచ్చాడు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే, దానిపై ఎందుకు సీబీఐ విచారణ కోరడం లేదని ఆయన ప్రశ్నించారు. మజ్లిస్‌పై కూడా బండి సంజయ్ దూకుడు చూపించారు. "ఒవైసీ తెలంగాణను ఇస్లాం రాజ్యంగా మార్చాలని చూస్తున్నాడు. హిందువులు ఏకం కావాలి. జూబ్లీహిల్స్‌లో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం" అని తెలిపారు. "రేవంత్ కాంగ్రెస్‌లో టోపీ పెట్టుకుని నటుడు వేణుమాధవ్‌లా కనిపిస్తున్నాడు" అని వ్యంగ్యంగా అన్నారు. హిందూ మతం పట్ల తాను నిబద్ధుడని చెబుతూ, "నేను హిందువును  టోపీ పెట్టి, దొంగ నమాజ్ చేసి ఇతర మతాలను కించపరచను" అని పేర్కొన్నారు. మజ్లిస్ గెలిస్తే ప్రజల భద్రత క్షీణిస్తుందని హెచ్చరించారు. "పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే, మహిళల మెడలలోని మంగళసూత్రాలకూ ప్రమాదం వస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. పహెల్గాం ఘటనను ప్రస్తావిస్తూ, ఉగ్రవాదులు హిందువులను గుర్తించి చంపిన ఘటనలను ప్రజలు మరవకూడదన్నారు. చార్మినార్‌పై కాషాయ జెండా ఎగరేయడమే తన లక్ష్యమని బండి స్పష్టం చేశారు. తొలుత బోరబండ రోడ్ షోకు అనుమతి లేదని ప్రచారం జరిగినా, బండి సంజయ్ "అనుమతి ఉన్నా, లేకపోయినా వస్తాను" అని ప్రకటించడంతో పోలీసులు చివరికి ర్యాలీకి ఓకే ఇచ్చారు.

# అరెస్ట్ చేస్తే కారణం నాకు రాతపూర్వకంగా చెప్పాలి: సుప్రీంకోర్టు

**ప్రతి అరెస్టుకూ రాతపూర్వక వివరాలు తప్పనిసరి -సర్వోన్నత న్యాయస్థానం**

**నిందితునికి అర్థమయ్యే భాషలో వివరించడం కచ్చితమని స్పష్టం**

**చట్టపర నిబంధనలు, నేరాల వివరాలు వెంటనే తెలియజేయాలి**

**మౌఖికంగానైనా చెప్పకపోతే అరెస్టు చెల్లదని హెచ్చరిక**

**తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాలకు పంపించాలని సుప్రీంకోర్టు ఆదేశం**



న్యూఢిల్లీ, నవంబర్ 7: దేశంలో ఆగమేఘాల మీద అరెస్టులు ఇక చెల్లవు. అరెస్ట్ సమయంలోనే నిందితునికి రాతపూర్వకంగా కారణాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేసులో పొందుపరిచిన చట్టాలు, నేరాల వివరాలు, వాటి సెక్షన్లు మొదలైన అంశాలు నిందితునికి అర్థమయ్యే భాషలో చెప్పాలని ఆదేశించింది. ముంబైలో జరిగిన బీఎండబ్ల్యూ ప్రమాద ఘటన కేసులో మిహిర్ రాజేశ్ షా పిటిషన్‌పై విచారణ చేపట్టి, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసీహ్‌ల ధర్మాసనం ఈ కీలక తీర్పు ఇచ్చింది. "భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(1) ప్రకారం అరెస్ట్ చేసే వెంటనే కారణాలు తెలియజేయడం వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాథమిక రక్షణ," అని జస్టిస్ మాసీహ్ పేర్కొన్నారు. మేజిస్ట్రేట్ ఎదుట రెండు గంటల్లోపు నిందితుడిని హాజరుచేస్తే తప్ప, అరెస్ట్ సమయంలోనే వివరాలు చెప్పాలన్నారు. ఒక వ్యక్తిని ఒకటి కంటే ఎక్కువ కేసుల్లో అరెస్ట్ చేస్తే, అన్ని కేసులకు సంబంధించిన చట్టాలు, సెక్షన్లు వేర్వేరుగా రాతపూర్వకంగా ఇవ్వాలని ధర్మాసనం పేర్కొంది. లిఖిత పద్ధతిలో వివరించలేని పరిస్థితుల్లో కనీసం మౌఖికంగానైనా చెప్పాలని, లేకపోతే ఆ అరెస్ట్ చెల్లదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాల హైకోర్టులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేసింది. "నిందితునికి అర్థంకాని భాషలో వివరించడం లేదా సమాచారం ఇవ్వకపోవడం రాజ్యాంగంలోని 21, 22 అధికరణాలను ఉల్లంఘించినట్లే," అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# జూబ్లీహిల్స్‌లో బలగాలని దించండి: ఈసీకి బీఆర్ఎస్ విజ్ఞప్తి

**రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని విజ్ఞప్తి**

**హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉందని ఫిర్యాదులో పేర్కొన్న బీఆర్ఎస్**

**పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని వెల్లడి**




కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని సీఈసీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున, పోలీసులు ఎన్నికలలో పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కూడా సీఈసీకి ఫిర్యాదు చేసింది. పోలింగ్ రోజున మజ్లిస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ఓట్ల రిగ్గింగ్, దొంగ ఓట్లకు పాల్పడే అవకాశం ఉందని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేసింది. పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తక్షణమే కేంద్ర బలగాలను నియమించాలని కోరింది.

**రేవంత్ రెడ్డిపై**

**రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు**

ఎన్నికల ప్రచారం సమయంలో ముస్లింలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, షకీల్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## జూబ్లీహిల్స్ పోటీలో మా గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి

గోప్య అవగాహన కొనసాగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో ఎంఐఎం కుట్రలతో బీజేపీ ఎదుగుదల అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారంలో వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నారని, ప్రజల సమస్యలపై ఎటువంటి సమాధానం ఇవ్వడంలేదని మండిపడ్డారు. సంక్షేమ హామీల అమలుపై స్పష్టత ఇవ్వకుండా, కేవలం మజ్లిస్ అనుకూలత కోసం ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రెండేళ్లలో ఇచ్చిన వాగ్దానాల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ క్యాలెండర్, మహిళలకు ఆర్థిక సహాయం, తక్కువ వడ్డీ రుణాలు, బంగారం పథకం, నిరుద్యోగ భృతి వంటి అంశాలు ఎక్కడున్నాయో ప్రశ్నించారు. హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని కిషన్‌రెడ్డి వివరించారు. ఆర్.ఆర్.ఆర్. తొలి దశ నిర్మాణానికి రూ.15,627 కోట్ల ప్రాజెక్ట్ రూపకల్పన పూర్తైందని, త్వరలో కేబినెట్ ఆమోదం లభిస్తుందని తెలిపారు. నగరంలోని అంబర్‌పేట, ఉప్పల్, ఆరాంఘర్, కూకట్‌పల్లి%–%బీహెచ్‌ఈఎల్ ఫ్లైఓవర్లకు భారీ నిధులు కేటాయించినట్లు వివరించారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రతిష్టకు పరీక్ష: సీఎం రేవంత్



ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బృందాలు క్షేత్రస్థాయిలో బలంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ డివిజన్లలో ఉండి రోజువారీ ప్రచారం కొనసాగించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉదయం నుంచే ప్రజల మధ్య పర్యటించి, రాత్రివరకూ ప్రచారాన్ని కొనసాగించాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో ముస్లిం, బీసీ ఓటర్ల మద్దతు కాంగ్రెస్‌కే వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "బస్తీల్లో ఉన్న ప్రతి ఓటరినీ చేరుకోవాలి ౧ అదే మన విజయానికి మూలం," అని సీఎం స్పష్టం చేశారు.

## ఫిరాయింపు కేసులో ఎమ్మెల్యేల విచారణ కొత్త దశలోకి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, జగదీశ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రతివాదుల తరఫున న్యాయవాదులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పలు ప్రశ్నలు సంధించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన విచారణలో తెల్లం వెంకటరావుపై దాఖలైన పిటిషన్‌పై ప్రశ్నలు సాగాయి. పార్టీ అనుమతి లేకుండా పిటిషన్ దాఖలు చేశారా, ఫిరాయింపు ఆరోపణలు వ్యక్తిగతంగానే చేశారా అనే అంశాలపై వివేకానంద్ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. వివేకానంద్ సమర్పించిన ఆధారాలు సర్టిఫైడ్ కాపీలా అనే ప్రశ్నపై న్యాయవాదుల మధ్య చర్చ చోటుచేసుకుంది. అలాగే డాక్టర్ సంజయ్‌పై జగదీశ్‌రెడ్డి సమర్పించిన సాక్ష్యాలపై కూడా వాదోపవాదాలు జరిగాయి. శుక్రవారం జరిగే విచారణలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీల పిటిషన్లు చర్చకు వస్తాయి. ఆ తర్వాత విచారణ తాత్కాలికంగా వాయిదా పడే అవకాశం ఉంది. ఈ నెల 12, 13 తేదీల్లో మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు ౧ కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితరుల కేసులు విచారణకు వస్తాయి. కడియం శ్రీహరి, దానం నాగేందర్ పిటిషన్లపై ఇంకా నిర్ణయం వెలువడాల్సి ఉందని వర్గాలు వెల్లడించాయి.

## బిహార్‌లో తొలి దశలో 64.66% పోలింగ్

పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీశారు. ముజఫర్‌పూర్, సమస్తీపూర్, వైశాలి జిల్లాల్లో 70 శాతానికి పైగా ఓటింగ్ నమోదై కొత్త రికార్డు సృష్టించాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్యంపై బిహార్ ప్రజల విశ్వాసం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మొత్తం 1,314 మంది అభ్యర్థులు ఈ దశలో బరిలో ఉన్నారు. చరిత్రలో ఇది బిహార్ ఎన్నికలలో అత్యధిక ఓటింగ్‌గా నిలవగా, 1951–52 ఎన్నికల్లో 42.6 శాతం మాత్రమే నమోదైంది. 2000లో 62.57 శాతం, 2020లో కోవిడ్ కారణంగా 57.29 శాతం మాత్రమే నమోదైంది. ఈసారి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ తర్వాత పోలింగ్ జరగడం గమనార్హం. తొలి దశలో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, తేజస్వీ యాదవ్ వంటి ప్రముఖులు ఓటు హక్కు వినియోగించారు. ఇక లఖీ సరాయ్‌లో ఉప ముఖ్యమంత్రి విజయ్‌కుమార్ సిన్హా కాన్వాయ్‌పై దాడి, బక్సర్ తదితర ప్రాంతాల్లో బహిష్కరణ ఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే మొత్తం పోలింగ్ శాంతియుతంగానే ముగిసింది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ ఈ ఎన్నికల్లో తమ కూటమిదే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "పెనపై రొట్టెను తిరగేయకపోతే మాడిపోతుంది ౧ ఇప్పుడు బిహార్ మారాల్సిన సమయం వచ్చింది" అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు.

## చొరబాటుదారులపై అనవసర మమకారంతో కాంగ్రెస్-ఆర్జేడీ

ఆదరించడం అంటే మన పౌరుల ప్రయోజనాలను త్యజించడమే," అని మోదీ ప్రశ్నించారు. బిహార్‌లో తొలి దశ ఓటింగ్ ఉత్సాహంగా సాగిందని ఆయన అభినందించారు. మహిళలు, యువత, వృద్ధులు అందరూ పెద్ద సంఖ్యలో ఓటు వేయడం ప్రజాస్వామ్య బలం అని పేర్కొన్నారు. "ఒక్క ఓటు దేశ దిశను నిర్ణయిస్తుంది," అని ఆయన అన్నారు. మోదీ మాట్లాడుతూ, "కాంగ్రెస్‌కి స్వయం సమృద్ధి, స్వదేశీ ఉత్పత్తులంటే ఆసక్తే లేదు. ప్రజా ప్రయోజనం కంటే కుటుంబ ప్రయోజనాలే ముఖ్యమని విపక్ష కూటమి చూపిస్తోంది. దేశంలో అవినీతి సంస్కృతికి మూలం కాంగ్రెస్, బిహార్‌లో అదే పాత్రను ఆర్జేడీ పోషిస్తోంది," అని ఘాటుగా విమర్శించారు.

# గాంధీ ఆస్పత్రి వైద్య సేవలు భేష్..

## హ్యూమన్ రైట్స్ కమిషనర్ చైర్మన్



సికింద్రాబాద్, నవంబరు 06 (వాయిస్ టుడే ప్రతినిధి): గాంధీ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు భేష్ అంటూ హ్యూమన్ రైట్స్ కమిషనర్ ఛైర్మెన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ కితాబు ఇచ్చారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర మానవహక్కుల కమిషన్ బృందం గాంధీ ఆసుపత్రిని సందర్శించింది. ఎమర్జెన్సీ వార్డును పరిశీలించి, విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడారు. అనంతరం వయో వృద్ధుల, చిన్న పిల్లల, సర్జరీ విభాగాలతో పాటు ఇతర అన్ని విభాగాలను సందర్శించి సంబంధిత రికార్డు లను పరిశీలించారు. సంబంధిత వైద్యులు, పేషంట్లతో కమి షన్ చైర్మన్ మాట్లాడి వారికి అం దుతున్న వైద్యాన్ని, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో నిర్వ హించిన మీడియా సమావేశం లో ఛైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ మాట్లాడారు. గాంధీ ఆస్పత్రి సేవలు సంతృప్తి కరంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా పీడియా ట్రిక్ సర్జరీ విభాగంలో జరుగుతున్న సేవలను ప్రశంసిస్తూ వైద్యులు, సిబ్బంది కృషిని అభినందించారు. నిత్యం వేలాదిమంది పేషెంట్లు, వారి సహాయకులు ఆసుపత్రికి వస్తుంటారని ఈ క్రమంలో కొంత ఇబ్బంది కలిగేది సహజమే అని అన్నారు. ఇది ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రి లాగా కాదని నిత్యం ఎంతమంది పేషెంట్లు వచ్చిన కాదనకుండా ఇక్కడ డాక్టర్లు ఎంతో ఓపికతో వైద్యం చేయడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణలో ఇలాంటి ఆసుపత్రి ఉండటం గర్వకారణం అని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను కమిషన్ సందర్శిస్తుందని దాని లో భాగంగా గాంధీ ఆసుపత్రిని సందర్శించనట్లు చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. ఆస్పత్రిని సందర్శించిన వారి లో కమీ షన్ సభ్యులు శివాది ప్రవీ ణ, డాక్టర్ బి.కిషోర్, కమిషన్ కార్యదర్శి,సీఈఓ ఏ.ఎన్. కాంతి వెస్లీ, డిప్యూటీ రిజి స్ట్రా ర్ బి.వి.ఏ. విజయ్, ప్రజాసంబంధాధికారి పి.శ్రీనివాస్ రావు, డీఎస్పీ రాములు, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఇందిరా ఇతర వైద్యులు, లకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి, చిలకలగూడ ఎస్‌హెచ్‌ఓ అనుదీప్ తదితరులు ఉన్నారు.



## నవీన్ యాదవ్ గెలుపు కొరకు బోరబండలో రోడ్ షోలో పాల్గొన్న విజయ్ శాంతి ఎమ్మెల్సీ

జూబ్లీహిల్స్, 6 నవంబర్ (వాయిస్ టుడే): కాంగ్రెస్ నాయకుడు బాబర్ గడపకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు కలిసి కాంగ్రెస్ కి మద్దతు చేయాలని తెలిపారు.. బాబర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ విజయ్ శాంతి ను పుష్పగుచ్చం అందించి శాలువా తో సత్కరించారు,. ఈ రోడ్ షో కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసిఉ ద్దీన్..సునీత మహిళా ఇంచార్జి.. ఖైరతాబాద్ డీసీసీ హైదరాబాద్ ఇంచార్జి రోహిన్ రెడ్డి.. చల్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి.. బాబా ఫసియోకి సతీమణి అభిబాష్ బాబా ఫసియోకి సతీమణి హబీబ సుల్తానా రోడ్ షో కార్యక్రమంలోరోడ్ షో ప్రచారంలో పాల్గొన్నారు.. ఎమ్మెల్సీ విజయశాంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి ఫ్రీ బస్సు సన్న రైస్ బియ్యం ఫ్రీ కరెంటు మరెన్నో సంక్షేమ పథకాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి.. యువ నాయకుడు యు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ప్రమాదవశాత్తు నాలాలో పడి వ్యక్తి మృతి

సికింద్రాబాద్, నవంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రమాదవశాత్తు నాలాలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన లాలాగూడు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ యుగంధర్ తెలిపిన వివరాల ప్రకారం... శాంతినగర్లోని ఆర్యనగర్ ప్రాంతానికి చెందిన అశోక్(43) చిత్తు కాగితాలు ఏరుకుంటూ స్థానికంగా బ్రిడ్జిల కింద, ఫుట్పాత్లపై పడుకుంటాడు. అయితే, మద్యానికి బానిసైన ఇతడికి ఫిట్స్ కూడా ఉంది. ఈ క్రమంలో గురువారం ఉదయం 9 గంటల సమయంలో లాలాపేట నుంచి సత్యనగర్ వెళ్లే మార్గంలో ఉన్నటువంటి నాలా గోడపై కూర్చున్నాడు. ప్రమాదవశాత్తు అందులో పడిపోవడంతో ఒక్కసారిగా ఫిట్స్ వచ్చి మృతి చెందాడు. ఆలస్యంగా ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని నాలాలో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

## ఎంపీ వద్దిరాజు యూసఫ్‌గూడలో మైనారిటీలతో సమావేశం

### బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ముస్లిం మైనారిటీల సంపూర్ణ మద్దతు



హైదరాబాద్, నవంబర్ 6 (వాయిస్ టుడే): బోరబండ – యూసఫ్‌గూడ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీకి మైనారిటీల నుంచి విస్తృతమైన మద్దతు వెల్లువెత్తుతోంది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, సీనియర్ నేతలు ఆశీస్ కుమార్ యాదవ్, ఆజామ్ అలీ ఆధ్వర్యంలో యూసఫ్‌గూడ డివిజన్ లక్ష్మీనరసింహ నగర్‌లో మైనారిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ నాయకులు బీఆర్ఎస్ పార్టీకి, అభ్యర్థి సునీతకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ౧ “తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మైనారిటీల అభివృద్ధికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వం విశేష కృషి చేసింది. ఉచిత కోచింగ్ సెంటర్లు, స్కాలర్‌షిప్‌లు, మైనారిటీ కార్పొరేషన్ రుణాలు, మసీదుల పునరుద్ధరణ %–% ఇవన్నీ బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమయ్యాయి” అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ ౧ “జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి మతం, ప్రతి వర్గం సమానంగా అభివృద్ధి చెందేలా ప్రయత్నిస్తా” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ప్రముఖులు ఫయీమ్, కైసర్, ఆజామ్, సమీ, ఇబ్రహీం, సలీమ్, అస్లాం, ఫైజల్, సాధిక్ తదితరులు పాల్గొని పార్టీ అధినేత కేసీఆర్, అభ్యర్థి మాగంటి సునీతకు తమ మద్దతు ప్రకటించారు. సభా ప్రాంగణం “జై బీఆర్ఎస్”, “జై కేసీఆర్” నినాదాలతో మార్మోగింది.

# భయం వీడండి, ముందడుగు వేయండి.. ప్రయత్నిస్తే గెలుపు మనదే

### పర్వతారోహకురాలు మాలావత్ పూర్ణ

### మాట గొప్పది, ఏదైనా చేయగలదు

### మాజీ ఐపీఎస్ రమణాచారి

### ఘనంగా బాలోత్సవం పిల్లల జాతర....






సికింద్రాబాద్, నవంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతిఒక్కరికీ లక్ష్యం ఉండాల్సిందే అని పర్వతారోహకురాలు మాలావత్ పూర్ణ చెప్పారు. లక్ష్యం లేకపోతే జీవితం వ్యర్థం అని, తొలి అడుగే విజయానికి నాంది అనీ, భయం వీడి ప్రయత్నిస్తే విజయం మనదే అవుతుందని చెప్పారు. బాల్యం ఎంతో కీలకమైనదనీ, ప్రతి ఒక్కరూ లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగాలని చిన్నారులకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద బాలోత్సవం ఆధ్వర్యంలో పిల్లల జాతర మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు, ఐఏఎస్ (రిటైర్డ్) కె.వి.రమణాచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నవయస్సులోనే 24 గ్రంథలయాలను ప్రారంభించి పుస్తకాలను సొంతంగా అందజేస్తున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆకర్షణ సతీశ్ బాలోత్సవం జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ పాడిన నీతో నీవు మాట్లాడుకో.. అన్న పాట ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. ప్రారంభ సభలో మాలావత్ పూర్ణ మాట్లాడుతూ...తొలుత టెక్కింగ్ మొదలు పెట్టినప్పుడు చాలా భయమేసిందనీ, అతి పేద కుటుంబం నుంచి వచ్చిన తాను ఇలాంటి అవకాశాన్ని వదులుకోవద్దనే పట్టుదలతో ఒక్కో మెట్టును అధిగమిస్తూ 13 ఏండ్ల వయస్సులోనే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించగలిగానని తన ఎదుగుదల ప్రస్థానాన్ని పిల్లలకు వివరించారు. ఇప్పుడు అన్ని ఖండాల్లోని అతి ఎత్తయిన శిఖరాలను అధిరోహించానని గర్వంగా చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం ద్వారా తెలంగాణలోని భువనగిరి కోటపైనా, ఏపీలో గండికోటపైనా టెక్కింగ్‌లో వేలాది మంది చిన్నారులకు శిక్షణ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తన ఎదుగుదలతో తల్లిదండ్రులు, ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, కోచ్ శేఖర్‌బాబు కృషి, ప్రోత్సాహం చాలా కీలకమైనదనీ, వారిని జీవితంలో ఎప్పటికీ మర్చిపోనని తెలిపారు. చిన్న వయస్సులోనే గ్రంథాలయాలు స్థాపిస్తున్న ఆకర్షణ సతీశ్ మాట్లాడుతూ...కరోనా కాలంలో తనకు ఎదురైన అనుభవాలు, పుస్తకాలు లేక చుట్టుపక్కల పిల్లలు పడుతున్న ఇబ్బందులను చూసిన తర్వాత కలిగిన ప్రేరణతో గ్రంథాలయాలు స్థాపించే పని మొదలు పెట్టాననీ, ఈ విషయంలో మెడికల్ రంగంలో నాన్న ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన గ్రామాలు, పోలీస్ స్టేషన్లు, జువైనల్ హోమ్స్, రైల్వే స్టేషన్లలో ఇప్పటి వరకూ 24 లైబ్రరీలను ప్రారంభించానని తెలిపారు. తాను మెట్రో రైల్వే స్టేషన్లో ప్రారంభించబోయే గ్రంథాలయ కార్యకమానికి ప్రధాని మోడీ రాబోతున్నారని చెప్పారు. పిల్లల్లో మానసిక ఎదుగుదలకు పుస్తక పఠనం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు. పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం, ఊహాత్మక శక్తి పెరుగుతాయన్నారు. రమణాచారి మాట్లాడుతూ... ఎవరెస్టు శిఖరంపై రిటైర్డ్ ఐఏఎస్ ఎస్.ఆర్. శంకరన్ చిత్రపటాన్ని ఎవరెస్టు శిఖరంపై పూర్ణ ప్రదర్శించడం గొప్ప విషయమనీ, పేదల ఐఏఏఎస్ గా పేరుపొందిన ఎస్. శంకరన్ శిష్యుడిగా ఈ విషయంలో గర్వపడుతున్నానని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా చిన్న వయస్సు నుంచే పూర్ణ మాదిరిగా లక్ష్యాలను పెట్టుకుని ముందుకు సాగాలని పిల్లలకు పిలుపునిచ్చారు. సాధించాలనే ఆశయం, కోరిక లేకపోతే జీవితం వ్యర్థమని స్పష్టం చేశారు. చిన్నప్పటి నుంచే ప్రతి విషయాన్ని తర్కించే తత్వాన్ని పిల్లలు అలవర్చుకోవాలని సూచించారు. తాను చిన్న వయస్సులో ప్రతి దానిపైనా ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలు రాబట్టుకుంటూ ముందుకు సాగడం వల్లనే ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. మాట కీలకమనీ, మాట తీరు బాగుంటే మనం ఉన్నత స్థాయికి ఎదుగుతామని చెప్పారు. బాలోత్సవంలో పిల్లల సందడి. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాలోత్సవం అట్టహాసంగా ప్రారంభమైంది. పిల్లల సందడితో ఆ ప్రాంతమంతా శోభను సంతరించుకుంది. సృజనాత్మక ప్రదర్శనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. సైన్స్ ఎగ్జిబిషన్‌లో చిన్నారుల సృజనాత్మక ప్రాజెక్టు వర్కులు, పిల్లలు వివరించే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. మత్తుపదార్థాలు కుటుంబాలపై ప్రభావం అనే అంశంపై చిత్రలేఖనం, సెల్‌ఫోన్– ఏఐ వల్ల కలిగే నష్టాలు అనే అంశంపై వ్యాస రచన, మత్తు పదార్థాలు అనర్థాలు అనే అంశంపై కథారచన పోటీల్లో పలువురు విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. జానపద, శాస్త్రీయ నృత్యాలు, వెస్ట్రన్ డ్యాన్సులు, దేశభక్తి గేయాల ఆలాపన, బతుకమ్మ, దాండియా ప్రదర్శనల్లో పిల్లలు ఆస్తకిగా పాల్గొన్నారు.



## సిక్కు మత స్థాపకుడు, మొదటి సిక్కు గురువు గురునానక్ 556వ జయంతి

వేడుకలకు హైదరాబాద్ వేదికగా సిద్ధమైంది. ఆయన శాంతి, సామరస్యం సందేశాన్ని వ్యాప్తి చేశారు. గురుద్వారా సాహెబ్ సికింద్రాబాద్ మరియు గురుద్వారా సింగ్ సభ, అఫ్జల్‌గంజ్‌ల నిర్వహణ కమిటీలు సంయుక్తంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. ఈ వేడుక ఉదయం 11 గంటలకు మొదలైంది కార్యక్రమం%శ్రీశీ బఖి% నుండి భాయ్ బాలాజీత్ సింగ్, పంజాబ్‌లోని పాటియాలా నుండి పద్మశ్రీ అసవేందర్ సింగ్ సహా దేశవ్యాప్తంగా ఉన్న బోధకుల గుర్బానీ కీర్తన (పవిత్ర శ్లోకాలు) పారాయణాలతో గుర్తించబడుతుంది.



## ఓయూలో బీసీ విద్యార్థి దీక్షకు భారీ మద్దతు

సికింద్రాబాద్(వాయిస్ టుడే):42% బీసీ రిజర్వేషన్ సాధనకై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో బీసీ విద్యార్థి జేఏసీ తలపెట్టిన దీక్షకు నూకల మధు యాదవ్ సభాధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,క్రాంతిదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పృథ్వీరాజ్ యాదవ్,బిసి జేఏసీ కో చైర్మన్ గుజ్జ సత్యం,మాజి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు,బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ కేంద్రం శీతాకాల పార్లమెంట్ సమావేశాలాలో 42% బిసి బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.బలమైన ప్రజా ఉద్యమాల ద్వార ప్రభుత్వాల మీద ఒత్తిడి పెంచి హక్కులను సాధించుకోవాలన్నారు.విద్యార్థులు ముందుండి కొట్లాడిని ఉద్యమాలు అన్ని ఫలించాయని...బిసి ఉద్యమానికి కూడా విద్యార్థులే బలమైన ఉద్యమ నిర్మానంగా ఎదగాలన్నారు.దీక్ష కార్యక్రమంలో,డా.జంపాల రాజేష్,ఎఐఓబిసిఎస్ఎ కిరణ్,జేఏసీ చైర్మేన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్,రాష్ట్ర అధ్యక్షుడు చిరాల వంశి.వైస్ చైర్మేన్‌లు మామిడాల రవి,బారి అశోక్ కుమార్,అధికార ప్రతినిధి నూకల మధు యాదవ్ జనరల్ సెక్రెటరీ కోల రాజశేఖర్ ముదిరాజ్,డివైఎఫ్ఐ ఆర్ ఎల్ మూర్తి వెంకట్,సెక్రటరీ సంతోష్,అశ్వణ్,శ్రీధర్,ఎఐఎస్ఎఫ్ ఉదయ్,ఎస్ఎఫ్ఐ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల ‘మహాగర్జన ‘ను విజయవంతం చేయాలి: కలకోటి రామన్న

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించతలపెట్టిన కార్మికుల హక్కుల ‘మహాగర్జన ‘చలో ఇందిరా పార్క్ వాల్పోస్టర్ను గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వద్ద టికెఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ కార్మిక సమాఖ్య(టికెఎస్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కలకోటి రామన్న మాట్లాడుతూ అసంఘటిత – సంఘటిత కార్మికుల ఆకలి కేకలను ప్రభుత్వాలకు వినిపించేలా ఈ మహాగర్జన కార్యక్రమానికి వేలాదిగా కార్మికులు తరలి రావాలనీ పిలుపునిచ్చారు. కార్మికులంతా ఒక రోజు పని చేయకుంటే దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుందనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. నియామకాల డిమాండ్తో ఏర్పాటైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు, బిల్డర్ల వద్ద పని చేసే కార్మికులకు, చిరు వ్యాపారులకు లేబర్ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ. పీఎఫ్ వర్తింపజేయాలన్నారు. మన హక్కుల్ని పోరాడి సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో టికెఎస్ చీఫ్ అడ్వయిజర్ లచ్చయ్య. రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ యతాకుల ఈశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి. అధికార ప్రతినిధి గువ్వలగట్టు శేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఏసుపాదం, జెల్ల పర్శరాములు, మహిళా అధ్యక్షురాలు చిలుముల్ల సుజాత, మహిళా కార్యదర్శి నీల రాథోడ్, ఉపాధ్యక్షురాలు పద్మ, అల్వాల వెంకన్న, కిషోర్ గౌడ్, మల్లేష్, సాగర్, వెంటసాయిలు, చంద్రయ్య తదితరులున్నారు.

## బి.టెక్ విద్యార్థుల గ్రేస్ మార్కుల ఫలితాలు తక్షణమే విడుదల చేయాలి: జార్జిరెడ్డి పి డి ఎస్ యు

సికింద్రాబాద్, నవంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): జేఎన్టీయూ అఫిలియేటెడ్ కాలేజీలలో చదువుతున్న ఫైనల్ ఇయర్ బి.టెక్ విద్యార్థుల గ్రేస్ మార్కుల ఫలితాలను జేఎన్టీయూ అధికారులు విడుదల చేయడం లేదనీ, తక్షణమే ఫలితాలను విడుదల చేయాలని జార్జిరెడ్డి పిడిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. అఫిలియేటెడ్ కాలేజీల నుండి గ్రేస్ మార్కుల కోసం అర్హత కలిగిన విద్యార్థుల లిస్టు ను జేఎన్టీయూ హైదరాబాద్ కు పంపిస్తారనీ, జేఎన్టీయూ హైదరాబాద్ ఆ విద్యార్థుల గ్రేస్ మార్కుల రిజల్ట్స్ ప్రకటించాలనీ, ఐతే ఇటీవల కాలంలో జేఎన్టీయూ హైదరాబాద్ రిజిస్ట్రార్, అడ్మినిస్ట్రేషన్ ఈ అంశం పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఇప్పటి వరకు ఈ రిజల్ట్స్ ప్రకటించలేదనీ, దీని వలన విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారన్నారు. విదేశాలలో లభించే అవకాశాలు విద్యార్థులు నష్టపోతున్నారనీ అన్నారు. విద్యార్థులు ఇన్ని రకాలుగా నష్టపోతున్న జేఎన్టీయూ హైదరాబాద్ రిజిస్ట్రార్ / అడ్మినిస్ట్రేషన్ కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్ గురించి బాధ్యతగా వ్యహరించడం లేదనీ, ఈ అంశం పై తెలంగాణ విద్యా శాఖ అధికారులు స్పందించి, జేఎన్టీయూ హైదరాబాద్ తక్షణమే స్పందించి అప్లై చేసుకున్న విద్యార్థుల ఫలితాలను తక్షణమే విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని జార్జిరెడ్డి పి డి ఎస్ యు విజ్ఞప్తి చేసింది. జేఎన్టీయూ హైదరాబాద్ అధికారులు తక్షణమే విద్యార్థుల ఫలితాలను విడుదల చేయాలని జార్జిరెడ్డి పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శుక్రవారం, 7 నవంబరు 2025

## ఉస్మానియా యూనివర్సిటీ సమగ్ర అభివృద్ధికై కలిసి రండి

### ఏబీవీపీ స్టేట్ యూనివర్సిటీ కన్వీనర్ జీవన్




సికింద్రాబాద్, నవంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ సమగ్ర అభివృద్ధికై కలిసి రావాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ డిమాండ్ చేశారు. బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఏబీవీపీ ఉస్మానియా విశ్వవిద్యాలయం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచ ప్రఖ్యాత గాంచిన విశ్వవిద్యాలయం ఉస్మానియా విశ్వవిద్యాలయం అని, అమెరికా, లండన్, జర్మన్, రష్యా, చైనా మరియు మరికొన్ని దేశాలు 1960 నుండి 1990 వరకు వచ్చి ఆ దేశాలలో విద్యా వ్యవస్థను, విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి ఓయూ కి వచ్చి పరిశోధనలు చేసి వారి దేశాలలో అభివృద్ధి చేసుకున్నారనీ, అలాంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈరోజు అడుగడుగునా సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వాలు చోద్యం చూడడం సిగ్గుచేటనీ విమర్శించారు. డిసెంబర్ 9వ తారీకు సీఎం రేవంత్ రెడ్డి 1000 కోట్లు ఇచ్చి అడుగు పెడతాను అని చెప్పడాన్ని ఏబీవీపీ స్వాగతిస్తుందన్నారు. కానీ విశ్వవిద్యాలయంలో ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర ఖాళీలను భర్తీ చేసి, పరిశోధనలను, ఇన్ఫ్రాస్ట్రక్చర్, నూతన ఓడివడిక తో ఉన్నటువంటి క్లాస్ రూమ్స్ ను, హొస్టల్ ను అభివృద్ధి చేసి ఓయూలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు.



## స్వర్గీయ సత్యనారాయణకు ఘన నివాళులు

హైదరాబాద్, నవంబర్ 6: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి స్వర్గీయ తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ గత నెల 28వ తేదీన మృతి చెందగా, ఆయన దశదిన కర్మకాండ గురువారం నార్సింగిలోని హెూం కన్వెన్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా రవిచంద్ర, రాజయ్య, దయాకర్ రావు, కమలాకర్, శ్రీనివాస్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితర ప్రముఖులు దివంగత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్వర్గీయ సత్యనారాయణ కుమారులు హరీష్ రావు, మహేష్ లను పరామర్శించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



## మూసాపేట్ చైతన్య బస్తీలో రూ.20 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనుల పరిశీలన

### కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్

కూకట్ పల్లి, నవంబర్ 6(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని చైతన్య బస్తీలో మూసాపేట్ డివిజన్‌లో చైతన్య బస్తీ పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజలకు దీర్ఘకాలంగా ఉపయోగపడే విధంగా నాణ్యతతో కూడిన సీసీ రోడ్డు నిర్మాణం జరగాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించాను. ఈ మేరకు పనులు సమయపాలనతో, ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రాంతంలోని రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు మరిన్ని అభివృద్ధి పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డి.శ్రీనివాస్, రవి గౌడ్, బండ్ల రవి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు

- సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేస్తాం
- కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6 (వాయిస్ టుడే): సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు, వసతులు, ధాన్యం తరలింపు తదితర అంశాలపై ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్ కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలు పరిశీలించాలని, ఏమైనా స్థానిక ఇబ్బందులు పరిష్కరించాలని, ఇంకా ఏమైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈరోజు వరకు జిల్లాలోని ఆయా కొనుగోలు కేంద్రాల్లో 37,050 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డిఓ శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్‌లో గులాబీ అలజడి!

### ఎంపీ వద్దిరాజు నేతృత్వంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్న భారీ బీఆర్ఎస్ ర్యాలీ

హైదరాబాద్, నవంబర్ 6 (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్‌గూడ, కృష్ణానగర్, వెంకటగిరి పరిసరాలు గురువారం సాయంత్రం గులాబీ మయమయ్యాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఘనమైన ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీకి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, తీగుల్ల పద్మారావు గౌడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, రసమయి బాలకిషన్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. యూసఫ్‌గూడ బస్తీలోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ం కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయం, చెక్‌పోస్ట్, యూసఫ్‌గూడ మెట్రో స్టేషన్, కృష్ణానగర్, జామా మసీద్ మహ్మది, వెంకటగిరి, గాయత్రి హిల్స్ రోడ్ మీదుగా గ్రీన్ బావార్చీ వరకు సుమారు రెండున్నర గంటల పాటు ఉత్సాహంగా కొనసాగింది. మాజీ శాసనసభ్యుడు, కవి, గాయకుడు రసమయి బాలకిషన్ ప్రచార రథంపై పాటలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపారు. కాలినడకన సాగిన ఈ ర్యాలీలో మహిళలు, యువత, మైనారిటీలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గులాబీ జెండాలు, కండువాలు, పూలతో ఉత్సాహంగా నిండిన ఈ ర్యాలీ లో మహిళలు "బుల్డోజర్ కావాలా? కారు కావాలా?", "శాంతి పాలన కావాలా? రౌడీ రాజ్యం కావాలా?", "స్కూటీల పంపిణీ ఏమైందీ?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్లకార్డులు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శుభప్రద్ పటేల్, వై. సతీష్ రెడ్డి, ఆశీస్ కుమార్ యాదవ్, లింగాల కమల్ రాజ్, లక్ష్మణ్ రావు, జీ.వి. రామకృష్ణారావు, చల్లా హరిశంకర్, బండారు రాజ్ కుమార్ పటేల్, రాఘవేందర్, ఆజామ్ అలీ, పుస్తె శ్రీకాంత్, కూన నరేందర్ రెడ్డి, పవన్ రెడ్డి, షబ్బీర్, ఫయీమ్, గొల్ల నర్సింగ్ రావు యాదవ్, గుండ్లపల్లి శేషగిరిరావు, కోట్ల వినోద్, నవీన్, మంజుల తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కూతుళ్లు అక్షర నాగ్, దిసిర కూడా ప్రచారంలో పాల్గొని యువతను ఆకట్టుకున్నారు. నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి, రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధ్వంసక విధానాలపై విమర్శలు చేశారు. ప్రచారానికి స్థానికులు, వ్యాపారులు, గృహిణీలు ఉత్సాహంగా స్పందించారు. యూసఫ్‌గూడ, కృష్ణానగర్, వెంకటగిరి పరిసరాల్లో "జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్!", "వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం!", "బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తుకే మన ఓటు!" నినాదాలు మార్మోగాయి.

# రెడ్డి వనభోజన మహోత్సవానికి సర్వం సిద్ధం

### కుకట్‌పల్లిలో ఏటీఆర్ రెడ్డి సంఘం కార్తీక వనభోజనాలు..

### నవంబరు 15న కేపీహెచ్‌బీలో ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు...

కూకట్‌పల్లి, నవంబర్ 6(వాయిస్ టుడే): రెడ్డి అనేది కేవలం ఇంటిపేరు కాదు... అదొక గొప్ప బ్రాండ్' అనే మహత్తర నినాదంతో ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ రెడ్డి సంగం (ఏటీఆర్ రెడ్డి సంఘం) సంయుక్త ఆధ్వర్యంలో కార్తిక మాస వనభోజన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మూడు ప్రాంతాల రెడ్డి సమాజ బంధువుల మధ్య బంధాలను, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ మహోత్సవాన్ని కూకట్‌పల్లిలో నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా గురువారం గోడ పత్రికను (వాల్ పోస్టర్) ను రెడ్డి సంఘ ప్రముఖులు, కుల పెద్దలు కే హెచ్ పి కాలనీలోని రమ్య గౌడ్ వద్ద గల రెడ్డి సంఘం కార్యాలయంలో విడుదల చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 2025, నవంబరు 15వ తేదీ శనివారం రోజున ఉదయం 10:00 గంటల నుంచి జరగనుంది. కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో ఉన్న కేపీహెచ్‌బీ ఫంక్షన్ హాల్, రోడ్డు నం.1 అండ్ 2 ఈ ఆత్మీయ కలయికకు వేదిక కానుంది.

**సోదరభావంతో ఐక్యత చాటేలా.....**

ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల నుంచి రెడ్డి సంఘం నేతలు, ప్రముఖులు, వందలాది మంది కుటుంబ సభ్యులు ఈ వేడుకకు హాజరుకానున్నారు. కార్తిక మాసంలో పవిత్రమైన వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా సాంస్కృతిక, సామాజిక విలువలను భావితరాలకు అందించాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు. రెడ్డి సమాజం




యొక్క పూర్వ వైభవాన్ని, ఐక్యతా శక్తిని చాటిచెప్పేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని ఏటీఆర్ రెడ్డి సంగం కూకట్‌పల్లి, హైదరాబాద్ ప్రతినిధులు తెలిపారు.

**సాంస్కృతిక శోభ:...**

వనభోజన మహోత్సవంలో పాల్గొనే అతిథులను అలరించేందుకు, సమాజంలోని ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు గాను, ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను (కల్చరల్ యాక్టివిటీస్) ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు ఉదయం నుంచి ఆహూతులను ఉల్లాసపరుస్తాయని నిర్వాహక కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఈ వనభోజన మహోత్సవానికి రెడ్డి బంధువులంతా కుటుంబ సమేతంగా వచ్చి, ఈ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆంధ్ర ,తెలంగాణ, రాయలసీమ రెడ్డి సంగం కుకట్‌పల్లి, హైదరాబాద్ వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి వేదిక స్థలాన్ని సులభంగా తెలుసుకునేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ సౌకర్యాన్ని కూడా అందుబాటులో ఉంచారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ జోరు

### - రవిచంద్ర స్పెషల్ ఇంటర్వ్యూ

**(వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 6 2025**

**ప్రశ్న: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సర్వేల ఫలితాలు ఏం సూచిస్తున్నాయి?**

**MP రవిచంద్ర:** "45 రోజులుగా జరిగిన అన్ని సర్వేల్లో ఒకే ఫలితం కనబడుతోంది – బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం. KK Surveys, Codomo, Chanakya, Ota Media House, People%μ%s Insight, Billion Connect వంటి విశ్వసనీయ సంస్థల సర్వేలూ ఇదే చెబుతున్నాయి. ప్రజలు రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై అసంతృప్తిగా ఉన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ అభివృద్ధి పాలనకు ఓటు వేయాలన్న సంకేతమే ఇది."

**ప్రశ్న: మైనారిటీ వర్గాల మద్దతు ఎంత?**

**MP రవిచంద్ర:** "ముస్లిం, క్రైస్తవ, ఇతర మైనారిటీ వర్గాల్లో సుమారు 50% మంది బీఆర్ఎస్‌కి మద్దతు ప్రకటించారు.

ఈ వర్గాలు అభివృద్ధి, భద్రత, విద్యా అవకాశాలను ముఖ్యంగా చూస్తున్నాయి. %దీఅశ్రీశ్రీఅశీఅ జశీఅవఞ్% సర్వే ప్రకారం, మైనారిటీ యువతలో %ఖు=% నాయకత్వంపై విశ్వాసం పెరిగింది."

**ప్రశ్న: స్వింగ్ ఓటర్ల ప్రాధాన్యం ఎంత?**

**MP రవిచంద్ర:** "స్వింగ్ ఓటర్లలో ఎక్కువ మంది బీఆర్ఎస్‌కి మద్దతు ఇస్తున్నారని సర్వేలు చూపుతున్నాయి.

ప్రభుత్వ పనితీరు, నగర రోడ్లు, శానిటేషన్, విద్య, ఆరోగ్య సౌకర్యాలపై ప్రజలు దృష్టి పెట్టారు. బీఆర్ఎస్‌కి అదనంగా 3% – 4% స్వింగ్ ఓట్లు రావచ్చని అంచనా."

**ప్రశ్న: కాంగ్రెస్ పాలనపై ఓటర్లు ఏమంటున్నారు?**

**MP రవిచంద్ర:** "రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజల



సమస్యలు పరిష్కరించబడలేదు, అభివృద్ధి నిలిచిపోయింది. రేవంత్ పాలన ప్రజలకు 'బుల్డోజర్ పాలన'లా మారింది. ప్రజలు నిరసనగా, అభివృద్ధి ఆశతో బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు."

**ప్రశ్న: కేసీఆర్ నాయకత్వంపై ప్రజల నమ్మకం ఎంత?**

**MP రవిచంద్ర :** "రెండు ప్రత్యేక సర్వేల్లో 66.66% ఓటర్లు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు. రాష్ట్రం లోని 10 ఏళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రభావం ఇంకా ప్రజలలో ఉంది. హైటెక్ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్, షాడో అర్బన్ డెవలప్‌మెంట్ వంటి పనులు ప్రజల విశ్వాసానికి బలం అయ్యాయి."

**ప్రశ్న: KTR ప్రచారం జూబ్లీహిల్స్ ఓటర్లపై ఎలా ప్రభావం చూపుతోంది?**

**MP రవిచంద్ర:** KTR ప్రచారం వ్యూహాత్మకంగా, వర్గాలవారీగా, ప్రాంతాలవారీగా జరిగుతోంది.

ప్రజలతో ప్రత్యక్ష సమావేశాలు, ఇన్‌టరాక్షన్ సెషన్లు, కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజల్లో కొత్త విశ్వాసం ఏర్పడింది. ప్రజలు ప్రత్యక్షంగా గులాబీ జెండా ప్రాధాన్యతను, అభివృద్ధి ప్రాజెక్టుల ఫలితాలను చూస్తున్నారు.

ఇది స్వింగ్ ఓటర్లను కూడా బీఆర్ఎస్ వైపుకు తారసపడేలా చేస్తోంది."

**ప్రశ్న: BC ఓటర్ల ప్రభావం ఎలా ఉంది?**

**MP రవిచంద్ర:** "జూబ్లీహిల్స్‌లో BC ఓటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరిలో 60% మంది బీఆర్ఎస్‌కి మద్దతు చూపుతున్నారని తాజా సర్వేలు చెబుతున్నాయి.

KTR, కేసీఆర్‌లు BC సంక్షేమం కోసం చేసిన స్కాలర్‌షిప్‌లు, కార్పొరేషన్‌లు, సబ్సిడీ లోన్లు వీరికి నమ్మకం కల్పించాయి.

ఇదే బీఆర్ఎస్ విజయానికి కీలకమవుతుంది."

ప్రజల స్పందన – తుది అంచనా

**ప్రశ్న: ప్రజల సెంటిమెంట్ ఎలా ఉంది?**

**MP రవిచంద్ర:** "జూబ్లీహిల్స్ ఓటర్లు బుల్డోజర్ పాలనకు పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

ప్రజల ముందు ఉన్న ఒకే ఎంపిక – బీఆర్ఎస్.

గులాబీ జెండా ఎగురుతుందన్న ఉత్సాహం నగరంలో స్పష్టంగా కనిపిస్తోంది.

KTR ప్రచారం ద్వారా ప్రజల మద్దతు మరింత బలపడి, స్వింగ్ ఓటర్లు కూడా కారు జెండా వైపుకు తారసపడుతున్నారు."

MP రవిచంద్ర స్పెషల్ కామెంట్

"ప్రజల నమ్మకం తిరిగి బీఆర్ఎస్ వైపు కదులుతోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం ప్రజా తీర్పు అవుతుంది.

KTR నాయకత్వం ప్రజలలో అభివృద్ధి విశ్వాసానికి ప్రతీకగా మారింది."





# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జోరు..

# సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ప్రచారం

హైదరాబాద్, నవంబర్ 6, 2025: జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలోని యూసఫ్‌గూడా డివిజన్‌లో కాంగ్రెస్ ప్రచారం వేగం పెరిగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు.

మిద్దెల జితేందర్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రభుత్వం 150 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమంగా నెరవేర్చుతున్నాం," అని తెలిపారు.

### ప్రభుత్వ హామీల అమలు – ప్రజల్లో సంతోషం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్‌ను 500కి అందించడం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల రుణ మాఫీ, వైట్ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం ఇండ్లు,

మరియు 10 లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ వైద్య సేవలు

ఈ హామీలు అన్నీ దశలవారీగా అమలు దిశగా ఉన్నాయని ఆయన వివరించారు. "ప్రజల కష్టాలు తీరేలా, పేద కుటుంబాలకు భరోసా కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి హామీ ఒక్కొక్కటిగా నిజమవుతోంది," అని ఆయన అన్నారు.

### ప్రతిపక్షాల ఆరోపణల్లో పసలేదని జితేందర్ వ్యాఖ్య

"ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణల్లో పసలేదని," మిద్దెల జితేందర్ స్పష్టం చేశారు. "10 సంవత్సరాలు పాలించిన బీఆర్‌ఎస్ పార్టీ ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలేదు. ప్రజలతో సంబంధం లేకుండా కేవలం మాటలకే పరిమితమైంది," అని ఆయన విమర్శించారు.

### బీసీ రిజర్వేషన్లపై కట్టుబాటు

బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని ఆయన గుర్తు చేశారు. "కేంద్రం ఇప్పటికీ ఆ నిర్ణయాన్ని అమలు చేయకపోవడం దురదృష్టకరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడానికి కృతనిశ్చయంతో ఉన్నారు," అని మిద్దెల జితేందర్ అన్నారు.

### నవీన్ యాదవ్ విజయం కోసం పిలుపు

"జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేయాలి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి బలం చేకూర్చాలి," అని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున సేవాదళ్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. వీధుల్లో నినాదాలు, ప్రజలతో స్నేహపూర్వక సంభాషణలు, హస్తప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ తరఫున ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.



## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

వేములవాడ నవంబర్ 6 (వాయిస్ టుడే): వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అని భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఏఈఓ అశోక్ కుమార్ భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగుల చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది. సీనియర్ లు అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి, గట్టు గౌతమ్ ఆలయ అర్చకులు వేద పండితులు ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

## బీసీలతో చెలగాటం అడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



కరీంనగర్,నవంబర్ 06(వాయిస్ టుడే):బీసీ రిజర్వేషన్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ ధ్వజమెత్తారు.బీసీ జేఏసీ నాయకులు దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలో ఉన్న రాజ్యాంగ సిద్ధాంతకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు.అందుకోసం నవంబర్ 13వ తేదీన స్థానిక కలెక్టరేట్ ముందు ధర్మదీక్ష చేపడుతున్నామని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీలో జరగబోయే గవర్నర్ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాచమల్ల రాజు,నారోజు రాకేష్ చారి, రంగు సంపత్ గౌడ్,ఆది మల్లేశం , మాదాసు సంజీవ్,వాయిల రాజ్ కుమార్,కాసరాజు,గాజ ప్రజ్జోత్ , ఆశిష్ గౌడ్,గుమ్మడి శ్రీనివాస్ , కాయతోజి బ్రహ్మచారి,కుసుంబ ఆదర్శ్ ,నితిన్,రాజేష్ గౌడ్,బిసి జేఏసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు..



## మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హార్టికల్చర్ జిల్లా అధికారి లత

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 6 : బోయినపల్లి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా హార్టికల్చర్ అధికారి కె. ఆర్. లత గురువారం భాద్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశీల ప్రత్యేక అధికారి లత కు పూల మొక్క ఇచ్చి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,కార్యాలయ సిబ్బంది గౌతం,ఆనంద్,వంశీ కృష్ణ లు ఉన్నారు.

# కేటీఆర్,కౌశిక్ రెడ్డిలపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే కే.ఆర్

### "అరెయ్ హౌలే కేటీఆర్ నీకు కాస్తైనా బుద్ధి ఉందా?"

### "సూసైడ్ స్టార్.. బ్లాక్ మెయిలర్ పాడి కౌశిక్ రెడ్డి"

### సీఎం పై అనుచిత వ్యాఖ్యలకు ఎమ్మెల్యే నాగరాజు తీవ్ర ఆగ్రహం



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తీవ్రంగా మండిపడ్డారు. కేటీఆర్,కౌశిక్ రెడ్డిలు తెలంగాణ సమాజానికి పట్టిన చీడ పురుగులు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. "అరెయ్ హౌలే కేటిఆర్ నీకు కాస్తైనా బుద్ధి ఉందా" అని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. నీవు చదువుకున్న అజ్ఞానివి అని..రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఏకవచన సంబోధన చేయడం సబబేనా దుయ్యబట్టారు.

### సూసైడ్ స్టార్.. బ్లాక్ మెయిలర్ పాడి కౌశిక్ రెడ్డి..

"వాడొకడు హుజూరాబాద్ సూసైడ్ స్టార్.." అని మరణం పేరుతో ఓట్లు దండుకున్న కౌశిక్ అనే బ్లాక్ మెయిలర్ కూడా మా పార్టీని,నాయకులను విమర్శించడం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. మైనింగ్ వాళ్లను బెదిరించి డబ్బులు వాసులు చేసిన విషయంలో సుబేదారి లో కేసు నమోదైన విషయం మర్చిపోయావా అని ప్రశ్నించారు. బిడ్డ మా కార్యకర్తలు తలచుకుంటే బట్టలు ఊడదీసి గ్రామాలలో తిరగనివ్వరు అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మగతనాన్ని ప్రశ్నించే స్థాయి నీది కాదు అని,ఆయన తన ధైర్యం, దమ్ము 2023 ఎన్నికల్లోనే నిరూపించారు అని.. ముఖ్యంగా మీ కుటుంబానికి చూపించారన్నారు. మా నాయకుడు ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికారని, మీరు దశాబ్దం పాటు మున్సిపల్ శాఖను నడిపి కూడా హైదరాబాదులో డ్రైనేజీ, రోడ్లు, నీటి సమస్యలు పరిష్కరించలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని సరిదిద్దే పనిలో ఉంది అని,మీలాంటి దోపిడీ పాలకులు అక్రమ సంపాదకులు రాష్ట్రాన్ని దోచేశారు అని విమర్శించారు. ప్రజాక్షేత్రంలో రాజకీయ నాయకులు ఆదర్శంగా ఉండాలని..సిగ్గు లేకుండా మాట్లాడటం తగదు అని హెచ్చరించారు. మీ దోపిడి పాలనకు చరమగీతం పాడినట్లే రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ప్రజలు ఘన విజయం సాధింపజేస్తారు అని ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు స్పష్టం చేశారు.

## జహీరాబాద్ వెంకటేశ్వర ఆలయంలో చోరీ




వాయిస్ టుడే ఝరాసంగం నవంబర్ 6: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా కాలనిలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో చోరీ జరిగింది. అర్ధరాత్రి దుండగులు ఆలయంలో ప్రవేశించి బంగారం, వెండితో పాటు హుండీలలో భక్తులు సమర్పించిన నగదును దొంగలించారు. అక్కడి నుండి పరారు కావాలనుకున్న దుండగులు బీట్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించి నగదు, నగలు వదిలి పారిపోయారు. గురువారం పోలీసులు ఆలయాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ రంగప్రవేశం చేసింది. ఆలయ అధ్యక్షులు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ దుండగులు దోచుకున్న నగదు, సొమ్మును పోలీసులను చూసి వదిలి పారిపోయారని, ఎలాంటి నష్టం జరగలేదని చెప్పారు. ఇక ముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు జహీరాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.




## బాధ్యతగా వ్యవహరిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

- వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి
- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

-వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ, నవంబర్ 6 (వాయిస్ టుడే): రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమలపై దిశ నిర్దేశం చేసిన వేములవాడ అదనపు ఎస్పీ, మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.



## పాన్ షాప్,లాడ్జీ లలో పోలీసు నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు

- గంజాయి రవాణా చేసిన అమ్మిన సేవించిన కఠిన చర్యలు తప్పవు
- టాస్కోఫర్స్ ఇన్స్పెక్టర్ నటేష్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6 (వాయిస్ టుడే): సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాపులు, లాడ్జీలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్కఫోర్స్ సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు టాస్కోఫర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ తెలిపారు. సి.ఐ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి లాంటి పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,టాస్కోఫర్స్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలలతో తరచు జిల్లా పరిధిలో ఉన్న లాడ్జిలలో,పాన్ షాప్,కిరాణా షాప్ లలో,బస్టాండ్ ప్రాంతాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు ఆనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారుజిల్లాలో గంజాయి రవాణా చేసిన,అమ్మిన,సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా శాశ్వత పరిష్కారం చేయాలి




**స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులకు బిక్ష కాదు,అది విద్యార్థుల హక్కు**

**తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్**

కరీంనగర్,నవంబర్ 06(వాయిస్ టుడే):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం (కోర్టు చౌరస్తా) వద్ద కళ్లకు గంతలు కట్టుకొని పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు,అది విద్యార్థుల హక్కు.రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల నుండి కళాశాలలు మూసివేసి యాజమాన్యాలు నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంలో కొంచమైనా చలనం లేకపోవడం బాధాకరం.కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం ఫీజులు బకాయిలు విడుదల కోసం శాశ్వత పరిష్కారం చేయాలి. అధ్యయనం చేసి,నిర్ణయిస్తామని చెప్పడం అంటే పూర్తిస్థాయిలో ప్రభుత్వం తమ భాధ్యత నుండి తప్పుకోవడమే అని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు రోడ్లమీదకి వచ్చినా గాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు.రియంబర్స్మెంట్ ఇవ్వమని కళాశాల యజమాన్యాలు అడుగుతే వారి పైన విజిలెన్స్ దాడులు చేయించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సిగ్గుమాలిన చర్య అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే మార్పు తీసుకొస్తా అని మానిఫెస్టోలో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పి మాట తప్పిన పరిస్థితి ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా విద్యాశాఖకి మంత్రిని కేటాయించిన పరిస్థితి లేదు.విద్యాశాఖను రాష్ట్ర ముఖ్యమంత్రి తన గుప్పెట్లో పెట్టుకుని విద్యార్థులకు ద్రోహం చేసే కుట్ర రేవంత్ రెడ్డి చేస్తున్నాడని అన్నారు.కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆసపెల్లి వినయ్ సాగర్,జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, దుర్గం భోగేష్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, అక్షయ్, నాయకులు అజయ్,మహేష్, సంతోష్, మణికంత, తేజ, ఈశ్వర్, శ్రీమాన్ పాల్గొన్నారు.

## 9వ తేదీన జూనియర్స్ చెస్ చాంపియన్షిప్ పోటీలు

**ఔత్సికులు నమోదు చేసుకోవాలని నిర్వాహకుల సూచన**




కరీంనగర్,నవంబర్ 06(వాయిస్ టుడే):విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన కరీంనగర్ నగరంలో కోతి రాంపూర్ లోని అన్నమనేని గార్డెన్స్ యందు జూనియర్స్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్,సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందనీ, అండర్ 18,అండర్ 14 ,అండర్ 12, అండర్ 10 నాలుగు విభాగాలలో గెలుపొందిన విజేతలైన క్రీడాకారులకు ప్రథమ బహుమతి ట్యాబ్, ద్వితీయ బహుమతి సైకిల్,తృతీయ బహుమతి స్మార్ట్ వాచ్ లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.ప్రతిభ కనబరిచిన యంగెస్ట్ ప్లేయర్స్ కి స్కూల్ బ్యాగు అందించడం జరుగుతుందనీ, టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో ఫార్చున్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులో 2డి ఈకో, ఈసీజీ, బీపీ,షుగర్ టెస్ట్ లను ఫ్రీగా టోర్నమెంట్కు విచ్చేసిన క్రీడాకారులకు ,వారి తల్లిదండ్రులకు ఉచితంగా టెస్టులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ పోటీలకు 18 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులు అని తెలిపారు. ఔత్సాహిక చదరంగ క్రీడాకారులు 8 వ తేదీ శనివారంలోగా తమ ఎంట్రీ ఫీజు 499/- రూ సెల్ నెంబర్ 7569229294 కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా చెల్లించి తమ ఎంట్రీని నమోదు చేసుకోగలరు.ఇతర వివరాలకు అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ 7569229294 లేదా 9030177607 నంబర్లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులను గోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**విద్యార్థులకు ఫీజు కష్టాలను తీర్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్కి ధన్యవాదాలు.**

**బోరబండ మీటింగ్ అనుమతులు రద్దు చేయడం అన్యాయం**

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు.**



కరీంనగర్, నవంబర్ 06 (వాయిస్ టుడే): డిగ్రీ,పీజీ ,ఇంజనీరింగ్,ఫార్మసీ కాలేజీలు మూతపడి నాలుగు రోజులవుతుందని,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలను, విద్యార్థులను గోసపెడుతుందని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలల కాలం గడిచిన నేటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించే వరకు కళాశాలలు బంద్ కొనసాగుతుందని యాజమాన్యాలు ప్రకటించడంతో విద్యార్థులు అకాడమిక్ ఇయర్ నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు.కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేద విద్యార్థుల చదువుల కష్టాలను తీర్చాలనే దృఢ సంకల్పంతో ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని పదవ తరగతికి విద్యార్థినీ విద్యార్థులకు.లోగడ సైకిళ్లను పంపిణీ చేసి వారి రవాణా కష్టాలు తీర్చి అండగా నిలిచారన్నారు.నేడు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 12292 మంది విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తన జీతం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తానని ప్రకటించడం గొప్ప విషయం అన్నారు.విద్యార్థుల టెన్త్ ఎగ్జామ్ ఫీజు పూర్తిగా చెల్లించేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.అలాగే బోరబండలో షెడ్యూల్ ప్రకారం కొనసాగాల్సిన కేంద్రమంత్రి బండి సంజయ్ మీటింగ్ కు అనుమతి ఇచ్చి రద్దు చేయడంపై ఆయన ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి పోలీసులు తలోగ్గడం సరికాదన్నారు.




## జర్నలిస్ట్ ఆతికం రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి కంటెస్టేడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణ పరామర్శ

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 6 : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ లో జర్నలిస్ట్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ , కుటుంబానికి ఇటీవల వారి నాన్న గారు మరణించగా కంటెస్టేడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్,ప్రవీణ్ రాజ్ ,రాజేష్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

**ఉత్సాహంగా పాల్గొన్న ట్రాక్టర్ యజమానులు**

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కేంద్రం లో ట్రాక్టర్ యజమానులు ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బోయిన్పల్లి మండల కేంద్రంలో పెద్దమాలయం నుండి డాక్టర్ యజమానులు ట్రాక్టర్లతో ర్యాలీగా బస్టాండ్ వరకు వెళ్లారు.తడగొండ గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ ప్రపంచ ట్రాక్టర్ యాజమాన్యం దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 6న జరుపుకుంటారు. ఈ దినోత్సవం వేడుకల వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ యజమానులైన రైతుల కృషిని, ప్రాముఖ్యతను గుర్తించడం. ట్రాక్టర్లు కేవలం వ్యవసాయానికే కాకుండా, ఫ్రంట్బ్లేడ్, వరికోత మిషన్లు వంటి వాటితో వేలాది మందికి ఉపాధిని కల్పిస్తున్న విషయాన్ని హైలైట్ చేయడం. ట్రాక్టర్ల రాకతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకునే అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.




## అర్ధరాత్రి దారి మైసమ్మ 46 గుడులు కూల్చివేత!

**నాయకుల నిరసన**

పెద్దపెల్లి జిల్లా: నవంబర్. 6 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిపిసి గోదావరిఖని ప్రాంతాలలో నిన్న అర్ధరాత్రి సమయంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది సహకారంతో 46 దారి మైసమ్మ గుడులు కూల్చడం వేత ఈ అరాచకాన్ని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈరోజు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా చౌరస్తా సమీపంలో కూల్చిన మైసమ్మ గుడి కూల్చిన చోటే పసుపు కుంకుమలు జల్లి, కొబ్బరికాయలు కొట్టి పునః ప్రతిష్టకు పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు అయోధ్య రవీందర్ మరియు సంతోష్ రెడ్డిలు మాట్లాడుతూ అర్ధరాత్రి దొంగల్లాగా మైసమ్మ గుడులను తొలగించి, మెజారిటీ హిందువుల మనోభావాలను దెబ్బతీసిన మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ ని, సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దుశ్చర్యలతో హిందూ సమాజాన్ని చాలెంజ్ చేస్తే చూస్తూ ఊరుకోమని, కూల్చిన 46 దారి మైసమ్మ గుడులను వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ తమ సొంత ఖర్చులతో నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అయోధ్య రవీందర్, సంతోష్ రెడ్డి, రామ్మూర్తి గౌడ్, నాగుల మల్యాల సత్యం, అంజన్న, అడిగొప్పుల రాజు, మునగాల సంపత్, కోమల మహేష్, కొండపర్తి సంజీవ్ కుమార్, ముసుకుల భాస్కర్ రెడ్డి, సుల్వ లక్ష్మీ నరసయ్య, ఐత పవన్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, రాకేష్, విశ్వాస్, మడికొండ శ్రీనివాస్, పిడుగు కృష్ణ, శివరామకృష్ణ,బుంగ మహేష్, వివిధ గుడుల బస్తీ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## యోగ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన దాసరి సాత్విక



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగ పోటీల్లో కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్ల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని 12-14 వయస్సు విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ మరియు ఉపాధ్యాయ బృందం సాత్వికను ప్రత్యేకంగా అభినందించారు. కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువు తో పాటు కోకరీకులర్ కార్యక్రమాలలో ఉన్నత స్థానంలో నిలవడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు. విద్యార్థిని ఎంపికకు కృషిచేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవత ప్రభాకర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



కరీంనగర్, నవంబర్ 06(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపదలో ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం కాగా ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపికృష్ణ తెలిపారు.కరీంనగర్ లోని కృష్ణ సాయి ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆపరేషన్ నిమిత్తం ఆపదలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ జాయింట్ సెక్రటరీ మడ్డి రవి చందర్ 14 వ సారి రక్తదానంతో ఆదుకున్నాడు.ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన రవిచందర్ ను ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు మరియ ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ, సభ్యులు ఏ మహేందర్,బి. మహేశ్ ,జి తిరుపతి, ఎస్.నిఖిల్ అభినందించారు.

## నవీన్ యాదవ్కు మద్దతుగా బోయినపల్లి కాంగ్రెస్ నాయకుల ప్రచారం




బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 6: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయినపల్లి మండల కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన చేతు గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారితో గెలిపిస్తే జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి చెందుతుందని ఓటర్లను అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు సంబ లక్ష్మి రాజం లు ఉన్నారు

## అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**జ్యోతి వెలిగించి ప్రారంభించిన కలెక్టర్**



మానకుండూర్, నవంబర్ 06 (వాయిస్ టుడే): మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జోన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల,కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.6,7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్,కబడ్డీ, రన్నింగ్,హై జంప్,లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచుల్లో తెలంగాణ వసతి గృహాలు

**సిబ్బంది నిర్లక్ష్యంతో అడుగంటి పోతున్న ఆహార నాణ్యత ప్రమాణాలు**

**కూరగాయల కాంట్రాక్ట్ దారులదే ఇష్టారాజ్యం కుళ్లిపోయిన కూరగాయలతో పొంచి ఉన్న ప్రమాదం**





హుస్నాబాద్ , నవంబర్ 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం లోని దాదాపు అన్ని వసతి గృహాలలో రోజు నిత్యం ఏదో ఒక దగ్గర సంఘటన జరుగుతూనే ఉన్నాయి... అయితే ప్రభుత్వం వీటన్నింటిని నిర్లక్ష్యంగా అప్పటికప్పుడు కొంత మేర తనిఖీలు చేసి విడిచిపెడుతుంది.. కానీ వసతి గృహాల అధికారులు సిబ్బంది మాత్రం వారి యొక్క పనిలో మార్పు రావడం లేదు .మరి సిబ్బంది వారి పిల్లలను ఎలా చూసుకుంటారో అలాగే విద్యార్థులు చూసుకోవాలని ఆలోచన సిబ్బందిలో కలవడం లేదు... మరి దీనికి కారణం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వసతి గృహాల వార్డెన్లు ఏ సమయానికి వస్తున్నారు ఏ సమయానికి వెళ్తున్నారో? అసలు తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు అర్థం కాని పరిస్థితి నెలకొంది అయితే వార్డెన్ నిర్లక్ష్యంతో కూరగాయల కాంట్రాక్ట్ దారుల ఇష్టారాజ్యంగా కరాబైన కుళ్ళిపోయిన కూరగాయలను అక్కడ పడేసి వెళ్ళిపోతున్నారు సిబ్బంది అవే కూరగాయలను వంట చేసి పిల్లలకు పెడుతున్నారు దాంతో పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు అయితే ఇందులో వార్డెన్ల నిర్లక్ష్యం ఉందని తల్లిదండ్రులు ఆరోపించినా కూడా కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని తనిఖీలు చేయడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు ..అయితే వార్డెన్లకు సమయపాలన ఏంటి అని ప్రజల్లో ఒక చర్చ నడుస్తుంది ?గతంలో ఒక హాస్టల్లో ఒక ఇద్దరు విద్యార్థులు నల్లుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన దానికి కారణం వార్డెన్ నిర్లక్ష్యమే అని స్పష్టంగా తెలుస్తుంది అయినా కూడా వార్డెన్ తీరు మార్చుకోకుండా మధ్యాహ్నం 12 గంటల తర్వాత వసతి గృహానికి వస్తున్నాడని చుట్టుపక్కల వారు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మరి ఆ వార్డెన్ పై చర్యలు తీసుకోవడం లేదు అతను ఎప్పుడు వస్తున్నాడు లేదా అని ప్రశ్నించడం లేదు ఇలా ప్రభుత్వ వసతిగృహాలలో చెదురు ముదురు సంఘటనలు చాలా జరుగుతున్నాయి.. అయితే నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తంగా చూస్తే వసతి గృహాలలో నాణ్యమైన భోజన విషయంలో అధికారులకు పట్టింపు లేదనే విషయం స్పష్టంగా అర్థం అవుతుంది. కొద్ది రోజుల కింద ఒక వసతి గృహంలో ఒక కూరగాయల కాంట్రాక్టు దారులు నేనిచ్చిన కూరగాయలు మాత్రమే తీసుకోవాలని అల్టిమేట్ జారీ చేయడం జరిగింది కానీ ఆ వార్డెన్ తిరస్కరించడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన పుష్టికరమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మెస్ చార్జీలను పెంచింది అయినా కూడా వార్డెన్ల తీరులో మార్పు రావడంలేదని తల్లిదండ్రులు బాహాటంగానే చెబుతున్నారు.. కొన్ని హాస్టల్లో అయితే కోడి గుడ్లు కూడా పెట్టడం లేదని మరియు మాంసాహార వండినప్పుడు పిల్లల కన్నా తక్కువ మోతాదులో వంట చేసి పెడుతున్నారని విద్యార్థులు బాహాటంగానే చెప్తున్నారు. చెబుతున్నారు అయితే ఇందులో విషయం ఏమిటంటే వార్డెన్లు సమయానికి రాకపోవడం వలన సిబ్బంది వసతిగృహానికిసంబంధించిన సామాను నిత్యవసర సరుకులుకూడా వారి ఇండ్లలోకి తరలించుకుంటున్నారని జనాల్లో చర్చ నడుస్తుంది ?మరి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వసతి గృహాలపై శ్రద్ధ చూపిస్తుంటే అధికారులు మాత్రం వారికి ఏం పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. మరి దీనిని ఆపే అధికారి ఎవరు వార్డెన్లపై అజమాయిషి అధికారి ఎవరు వీరు కనీసం వసతి గృహాలను తనిఖీ చేసే అధికారులు ఉన్నారా లేరా? అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. గత నెల 7న జరిగిన సనాధుల వివేక్ మృతి ఆధారంగా హాస్టల్లో ర్యాగింగ్ జరుగుతుందని వార్డెన్లు సిబ్బంది నిర్లక్ష్యం మూలాన ఇలాంటి ప్రమాదాల జరుగుతున్నాయని విద్యార్థులు బాహాటంగానే తల్లిదండ్రులకు చెప్తున్నారని సమాచారం.మరి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఇకనైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా లేదా అని అనుమానం ప్రజల్లో కలుగుతుంది అయితే ఇదంతా జరుగుతున్న ప్రభుత్వ వసతి గృహాల్లో కూరగాయల కాంట్రాక్టు దారులపై చర్యలు తీసుకోవాలని కూరగాయలను తాజాగా వేసే కొత్త వారికి అవకాశం ఇచ్చి నాణ్యతగా ఉండేలా చూడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఇందులో విశేషమేమిటంటే కొంతమంది కూరగాయల కాంట్రాక్టర్లు రాజకీయ నాయకుల అవడంతో వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని వార్డెన్లు బాహటంగానే చెప్తున్నారు ఇకనైనా ప్రభుత్వం మేలుకొని ప్రభుత్వ అధికారులు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న వ్యవస్థపై పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా ?మరియు పిల్లలు రాత్రి సమయాల్లో బయటికి వెళ్తున్నారు అని అనుమానం.. తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు కాబట్టి దానిపై చర్యలు తీసుకోవాలని సిబ్బందిని సరియైన విధంగా గాడిలో పెట్టాలని నియోజకవర్గ ప్రజలు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఇకనైనా అధికారులు వసతి గృహాలను తనిఖీ చేస్తానని పిల్లలకు మంచి నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు చేపడతారని వేచి చూద్దాం...



## మిల్లుల ఇటుక బట్టీల కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు వినతి

మిర్యాలగూడ నవంబర్ 6 (వాయిస్ టుడే): మండలంలోని గూడూరు గ్రామ పరిధిలో గల రైస్ మిల్లులు, ఇటుక బట్టీల కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని గూడూరు గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని రైస్ మిల్లుల పొగ ద్వారా గ్రామంలోని ఇండ్లలోకి విపరీతంగా పడుతుందని వారన్నారు. రైస్ మిల్లులో బాయిల్డ్ చేసిన నీరును రీసైక్లింగ్ చేయకుండా రోడ్డు వెంబడి వదిలి వేస్తున్నారు. దీంతో గ్రామం మొత్తానికి విపరీతమైన దుర్వాసన వస్తుందని వారు తెలిపారు. అద్దంకి నార్కెట్పల్లి హైవేకు ఇటుక బట్టీల నుండి విపరీతమైన బూడిద వస్తుందని వాహనదారులకు పాదచారుల కళ్ళలో పడి కంటి జబ్బులు వస్తున్నాయని వారు అన్నారు. ఈ హైవేపై రైస్ మిల్లుల సమీపంలో ఈ బూడిద వల్ల యాక్సిడెంట్లు అంగవైకల్యం మరణాలు సంభవిస్తున్నాయని వెంటనే మిల్లుల ఇటుక బట్టీల కాలుష్య నివారణకు వారు డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ ప్రజలందరూ కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వినతి పత్రం అందించిన వారిలో బొంగరాల మట్టయ్య. మూగల సైదులు యాదవ్. నూకపంగ కాశయ్య తదితరులు ఉన్నారు



## స్వలాభ విమర్శలు మాని MLC మధుసూదనచారీ ప్రజా సమస్యలపై ద్రుష్టి పెట్టాలి

శాయంపేట (వాయిస్ టుడే): భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగే బి ఆర్ యస్ వర్గ పోరులో భాగంగా నేనంటే నేను అనే రీతిలో MLC మధుసూదనచారి అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.పంట నష్టపోయిన రైతులకు, ముంపు ప్రాంత బాధితులను పరామర్శించి వారికి సహాయ సహకారాలు, నష్టపరిహారం అందచేస్తామని భరోసా కల్పించారని, మీ అధినేత మాజీ సిఎం కే సి ఆర్ లాగా ఫార్మ్ హౌస్ లో పండుకొని కాలక్షేపం చేయడం లేదని, నష్ట పోయిన పంటలపై వ్యవసాయ అధికారులతో సర్వే జరుగుతుందని అన్నారు. రైతులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయొద్దని, రైతులకు ఏక కాలంలో రుణమాఫీ మాఫీ చేసిన, బోనస్ అందించిన ఘనత ప్రజాప్రభుత్వానిది అని అన్నారు.బి ఆర్ స్ వర్గ పోరులో భాగంగా నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డిపై పట్టు నిలుపుకోవడం కోసం అర్ధరహిత వ్యాఖ్యలు చేయడం మానుకొని, ప్రజా సమస్యలపై ద్రుష్టి పెడితే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, కృష్ణమూర్తి, సమ్మిరెడ్డి, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్లు జోకిన వెంటనే రసీదు ఇవ్వాలి

**తడిసిన వడ్లను ఎలాంటి చెరతులు లేకుండా కొనుగోలు చేయాలి.**

**-ఐకెపి సెంటర్లను సందర్శించిన తెలంగాణ రైతు కూలి సంఘం.**

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని,ముస్కాన్ పేట గ్రామంలో గురువారం రోజు ఐకెపి సెంటర్లను సందర్శించడం జరిగింది. రైతులను వివరాలు అడిగి తెలుసుకుని రైతు కూలి సంఘం నాయకులు రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది రైతు కూలి సంఘం నాయకులు రైతులతో మాట్లాడుతూ తడిసిన వడ్లను ఎలాంటి చెరతులు లేకుండా ఇబ్బంది పెట్టకుండా రైతుల నుండి వడ్లు కొనుగోలు చేయాలని అదేవిధంగా కాంట తూకం జోకిన వెంటనే రసీదు ఎన్ని క్వింటర్లు ఎన్ని డబ్బులు వస్తాయని వెంటనే రసీదు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఐకెపి సెంటర్ల యజమానులను డిమాండ్ చేయడం జరిగింది రసీదు ఇవ్వని ఎడల రైతులు మోసపోవడం జరుగుతుంది లారీ లోడు చేసుకుని మిల్లుకు పోయిన తర్వాత మిల్లు యజమానులు వడ్లు నాని నాయి నల్లబడ్డాయి తాలు ఉన్నది దోమ ఉన్నదని పేర్లతో ఐకెపి సెంటర్ల యజమానుల ద్వారా రైతులకు తెలియజేసి ప్రభుత్వం చెప్పిన ధర కాకుండా మిల్లర్లు చెప్పిన ధరలకు రైతులు అమ్ముకోవడం జరుగుతుంది ఏమి తోచని భయాందోళనతో రైతు మిల్లర్లు ఐకెపి సెంటర్లు చెప్పిన ధరలకు తలవంచక తప్పలేదు దీన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి ఐకెపి సెంటర్లకు ఆర్డర్ చేసి సూచన జోకిన వెంటనే రసీదు ఇవ్వాలని ఐకెపి సెంటర్లకు తెలియజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం,రాష్ట్ర కోశాధికారి.భామండ్ల రవీందర్,జిల్లా కార్యదర్శి, మాషం ఆంజనేయులు. స్థానిక రైతులు.కనకయ్య,లచ్చవ్వ, వెంకటరెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఊరురా,వాడ వాడన సిపిఐ జెండాలు ఎగురవేస్తూ వందేళ్ల ఉద్యమ చరిత్రను ప్రజలకు వివరించాలి

**సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




హుస్నాబాద్, నవంబర్ 7 బీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు విలేకరుల సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తేదీన భారత దేశంలో ఆవిర్భవించిన సిపిఐ

వచ్చే డిసెంబర్ 26నాటికి వందేళ్లు నిండుతాయని, ఈసందర్భంగా సిపిఐ నిర్వహించిన ఉద్యమ ఘట్టాలను,విజయాలను,మహోజ్వల చరిత్రను నేటితరానికి,ప్రతి గడప గడపకు వెళ్ళి తెలియజేయాలని, అన్ని శాఖల్లోఎర్రజెండాలు ఎగురవేస్తూ,ర్యాలీలు, సభలు,సెమినార్లు నిర్వహిస్తూ, జనసేవాదళ్ క్యాంపులు నిర్వహించాలని,రాష్ట్ర పార్టీ వైపున నిర్వహించే జాతను జిల్లాల్లో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్ర బిక్షపతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సిపిఐ పోరాటాలు శాశ్వతం అని ప్రజల కోసం ఎర్రజెండా ఎప్పుడు తోడుగా ఉంటుందని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెంచేందుకు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చూస్తుందని సిపిఐ 100 ఎడ్ల శత జయంతి ఉత్సవాల సందర్భంగా దేశంలోని మావోయిస్టు పార్టీ తో సహా ఎర్రజెండా పార్టీలు అన్ని ఏకమై దేశంలో మతోన్మాదం లేని భారత లౌకిక దేశంగా చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళవేని శంకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కనుకుట్ల శంకర్,ఆదరి శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జాగీర్ సత్యనారాయణ, నాగేల్లి లక్ష్మారెడ్డి, వెల్పుల శ్రీనివాస్, బత్తుల బాబు, లంకదాసరి కళ్యాణ్, ఆదరి రమేష్, ఉట్కురి రాములు, కర్రె లక్ష్మణ్, గూడేం లక్ష్మి, చాడ శ్రీదర్ రెడ్డి, మంచాల రమాదేవి, గూడ పద్మ, తెరాల సత్యనారాయణ, అందే స్వామి, బుడిద సదాశివ, అయిలేని సంజీవరెడ్డి, జనగాం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లు ఎక్కువయ్యారు జాగ్రత్త!







**ఏసిపి రమేష్, సిఐ ఇంద్రసేనారెడ్డి**

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 6 (వాయిస్ టుడే): గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "సైబర్ జాగృతిగా దివస్" సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహనసదస్సు ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలోఎక్కువ గా మోసపోతున్న Business Investment Frauds, including Stock Trading and IPO scams, are among the most prevalent cybercrimes, Crypto/Bitcoin Fraud, jumped deposit money Fraud, and (MLM) Multi leval Marketing Fraud , Bitcoin trading Fraud నుండి వారిని అప్రమత్తం చేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో ఎక్కువగా Crypto/Bitcoin Frauds, MLM Fraud% బాధితులు వుంటున్నారు.

దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ అవగాహనా కార్యక్రమం లో భాగంగా క్రిక్టో కరెన్సీ, బిట్ కాయిన్స్, మల్టీ లెవెల్ మార్కెటింగ్ ఫ్రాడ్స్, గురించి మరియు సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపిఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... ముఖ్య%శీ%గా ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టు కు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివరించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసు వారు చేయరు అని వివరించి మరియు ఒకవేళ అలాంటి డిజిటల్ అరెస్టు కాల్స్ వస్తే వాటికి ఎలా స్పందించాలి, మల్టీ లెవెల్ మార్కెటింగ్, చైన్ లింక్ సిస్టం, బిట్ కాయిన్స్, క్రిప్టో కరెన్సీ, Business Investment Frauds, including Stock Trading and IPO% స్కామ్స్ లపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలు వారికి వివరించడం జరిగింది. అంతే కాకుండా CYBER CRIMEకు గురైనట్లయితే వెంటనే www.cybercrime.gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాల గురించి వారు తెలుసుకున్నది వివరించి వారిని కూడా అప్రమత్తం చేయాలి అని చెప్పారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https:// cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని వారికి కి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఇంద్రసేన రెడ్డి, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, లు మరియు కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

## సైబర్ క్రైమ్ పోలీస్ అధికారి శ్రవణ్ కుమార్



నాగార్జునసాగర్ నవంబర్ 6 వాయిస్ టుడే ప్రతినిధీ విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని పూర్వ విద్యార్థి, సైబర్ క్రైమ్ పోలీస్ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రవణ్ కుమార్ గురువారం ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఆ తరువాత విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి శాంతికపోతాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని క్రీడల వల్ల విద్యార్థులు శారీరిక బలంతో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. క్రీడల్లో రాణించిన వారు భవిష్యత్‌లో అన్ని రంగాల్లో రాణిస్తారని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలపై మక్కువ పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు.

జిల్లాస్థాయిలో 16 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడా పోటీలో పాల్గొంటున్నారు గురువారం జరిగిన క్రీడాంశాలలో గెలుపొందిన జట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం విభాగంలో స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం గణేష్ ప్రథమ స్థానంలో నిలవగా. షాట్ పుట్ విభాగంలో ఎస్ ఓ ఈ అనంతారం పాఠశాల జట్టు,లాంగ్ జంప్ విభాగంలో మూసి పాఠశాల జట్లు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఇక కబడ్డీ పోటీలో చిలుకూరు, అనంతారం జట్లు పోటీ పడగా అనంతారం జట్టు విజయం సాధించింది. వాలీబాల్ పోటీలో నాగార్జునసాగర్, సూర్యాపేట జట్లు పోటీ పడగా నాగార్జునసాగర్ జట్టు విజయాన్ని అందుకుంది.కోకో క్రీడలో రాజపేట, అవంతీపురం జట్లు పోటీ పడగా రాజపేట జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ సభ్యులు శివాజీ రాజ్, నాట్కో ఫార్మా అధికారి చంద్ర చంద్రశేఖర్, పాఠశాల ఏటీపీ సంతోష్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు జ్యోతి, అరుణ పి ఈ టి లు నరసింహ, జానకిరామ్, డిప్యూటీ వార్డెన్ అజయ్ చంద్ర ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్పెషల్ లోక్ అదాలత్

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-06 వాయిస్ టుడే: నవంబర్ పదిహేనవ తేదీన సుల్తానాబాద్ కోర్టు లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జడ్జి గణేష్ సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. మూడు సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు, చెక్ బౌన్స్ కేసులు స్పెషల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎజిపి దూడం ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, వోడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, చీకటి సంతోష్, నర్సయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్, స్నేహ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రారంభానికి చర్యలు వేగవంతం చేయాలి!

### సుల్తానాబాద్ పర్యటనలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్ -06 వాయిస్ టుడే: మానసిక దివ్యాంగుల పాఠశాల పదిహేను రోజులలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి నిర్మాణంలో ఉన్న మానసిక దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమం పనులను, కేంద్రీయ డ్రగ్ స్టోర్ కేంద్రీయ మందుల గిడ్డంగి కేంద్రం లను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ లో నిర్మాణమవుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి పదిహేను రోజులలో ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధాశ్రమ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల పాఠశాలలో అడ్మిషన్ కోసం నలభై మంది పిల్లలు వచ్చిన నేపథ్యంలో తల్లితండ్రులతో సంప్రదిస్తూ రెగ్యులర్ గా పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చూడాలని, పిల్లలకు అవసరమైన బోధన సామాగ్రి, ఆట వస్తువులు సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం కేంద్రీయ డ్రగ్ స్టోర్ కేంద్రీయ మందుల గిడ్డంగి లను ఆకస్మికంగా పరిశీలించి వైద్య కళాశాల రామగుండం కు మందుల సరఫరా రెగ్యులర్ గా ఉండాలని తెలిపారు. డ్రగ్ స్టోర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, స్టోర్ ఫార్మసి సిబ్బంది శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు...



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా అధికారి శ్రీమాల

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-06 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి సుగ్లాంపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను, స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించిన, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. రైతులు పదిహేడు శాతం లోపు తేమ ఉండేటట్లు చూడాలని తేమ వచ్చిన వడ్లను వెంటవెంటనే కొనుగోలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ యన్ వెంకటేశ్వర్లు సంఘం డైరెక్టర్స్ గాజుల రాజమల్లు, పన్నాల రాములు, సంఘం కార్యదర్శి బూరుగు సంతోష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, ఈర్ల శేఖర్, కల్వల శ్రీనివాస్, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో భారత్ హుండాయ్ కారు న్యూ లాంచింగ్



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : హుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కొత్తగా లాంచ్ చేసిన ద ఆల్ న్యూ హుండాయ్ వెన్యూ 5 సీటర్ కాంపాక్ట్ ఎస్ యువి కారును భారత్ హుండాయ్ కొత్తగూడెం బ్రాంచ్ నందు డిటివో వి వెంకటరమణ గురువారం నాడు లాంచ్ చేశారు. ఈ న్యూ వెన్యూ కార్లో డ్రైవర్, ప్యాసింజర్ వెంటిలేషన్ సీట్, ఫోర్ వే ఎలక్ట్రికల్ డ్రైవర్ సీట్ హైట్ అడ్జస్ట్మెంట్, 12.3 టచ్ స్క్రీన్ డిజిటల్ క్లస్టర్, హుండాయి స్మార్ట్ సెన్స్ లెవెల్ టు అడాస్, కెమెరాస్ ఈ విధంగా ఆల్ 4 - డిస్క్ బ్రేక్స్, ఎలక్ట్రికల్ పార్కింగ్ బ్రేక్ విత్ ఆడియో హెూల్డ్, 375 లి బూట్ స్పేస్ ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ కొత్తగూడెం రీజియన్ మేనేజర్ ఎమ్ సత్యనారాయణ, భారత్ హుండాయ్ సీఈవో షయాన్ కృష్ణ, కొత్తగూడెం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏ బాబు రెడ్డి, సేల్స్ మేనేజర్, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 6 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు మీటింగ్ హాలులో జిల్లా అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ పెండింగ్ కేసులలో త్వరితగతీన సాక్షులను కోర్టుల వారీగా తీసుకొని రావాలని , స్పీడు డిస్పోజల్ కు సహకరించాలని, వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులలో వారంట్ లు త్వరితగతిన అమలుపరచాలని చెక్కు బౌన్స్ కేసులలో ఫిర్యాదుదారుల సహకారంతో అట్టి వారెంట్ లను అమలుపరచాలని ,వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఇల్లందు, మణుగూరు కోర్టు కాంపౌండ్ లను పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో కేసులలో సాక్ష్యం వెంట వెంటనే తీసుకుని రావాలని అందులకు పోలీసు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం. రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కే.కిరణ్ కుమార్, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, ఎస్.పి.బిరుదు రాజు రోహిత్ రాజు, జాయింట్ కలెక్టర్ డి. వేణుగోపాల్ ,భద్రాచలం ఏ .ఎస్పీ విక్రాంత్, డిసిఆర్బి డీఎస్పీ ఏం .మల్లయ్య స్వామి, కొత్తగూడెం,పాల్వంచ, మణుగూరు డిఎస్పీలు, ఎక్సైజ్ డిఎస్పి ,ఫారెస్ట్ అధికారులు ,మున్సిపల్ కమిషనర్ సుజాత, అన్ని డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు, పాల్గొనగా , ఈ సందర్భంగా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సెప్టెంబర్ 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించిన ధర్మిలా కోర్టు కానిస్టేబుల్ లకు, కోర్టు లైజాన్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ఫర్నిచర్ ట్రైనింగ్‌కు ఎంపికైన వారికి కలెక్టర్ శుభాకాంక్షలు




భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 6 (వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన “మల్టీపర్పస్ అసిస్టెంట్ ఫర్ ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్స్టాలేషన్” శిక్షణ ఎంపిక పరీక్షల్లో 19 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్, ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ నవంబర్ 17 నుంచి హైదరాబాద్‌లోని ఎన్ఎస్‌టీఐ ఎఫ్ఎఫ్‌సీలో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థికి రూ. 5,000 రిజిస్ట్రేషన్ ఫీజును జిల్లా యంత్రాంగం భరిస్తుందని, శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం సదుపాయం సీఎస్ఆర్ సహకారంతో అందించబడుతుందని తెలిపారు. ఏఎన్‌బీ ఎంటర్‌ప్రైజెస్ అండ్ ఎక్స్‌పీరియాస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 7 మంది అభ్యర్థులకు రూ. 12,500 చొప్పున మొత్తం రూ. 87,500 చెక్కును కలెక్టర్‌కు అందజేసింది. మిగిలిన 12 మంది అభ్యర్థులకు కూడా ఇతర సంస్థల ద్వారా స్పాన్సర్‌షిప్ లభించింది. కార్యక్రమంలో ప్రశాంత్ నాయర్ (ఎఫ్ఎఫ్‌సీ వైస్ ప్రెసిడెంట్), ఏ. సంతోష్ మారి (ట్రైనర్), అధికారులు వెంకయ్య, ప్రసాద్ రెడ్డి, సైదేశ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షంతో కొట్టుక పోయిన రోడ్లకు మార్మతులు చేయాలి....

### గుంతలు పడి ప్రమాదకరంగా మారిన రోడ్ల మార్మతుల పై ప్రభుత్వనికి పట్టింపు లేదు...

### గుంతల పడ్డ రోడ్లను పట్టించుకోక పోతే పోరాటం చేస్తాం

హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోనిగత వారం రోజుల క్రితం మొ%శీ%థ తుపాన్ ప్రభావం తో భారీ వర్షం కురిసి హుస్నాబాద్ ను%శీ%డి కరీంనగర్ కు వెళ్లే మెయిన్ రోడ్ గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే పట్టించుకునే పరిస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం లేదు భారీ గుంతలు పడి వాహనదారులు ప్రమాదనికి గురియినా పరిస్థితి లు ఉన్నాయి గుంతలు పడ్డ రోడ్ల కు మార్మతులు చేపట్టాలని అనేక సార్లు మోర పెట్టుకున్న అధికారులు పట్టించుకునే పరిస్థితి లో లేరు కనీసం స్థానిక శాసన సభ్యులు మరియు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ప్రజల ఇబ్బందులు పట్టించుకోవడం లో నిర్లక్ష్యంగా వ్యవరిస్తునట్లు స్ప ష్టంగా కనబడుతుంది గ మంత్రి వర్యులు నియోజకవర్గం లో నే రోడ్లను పోతే ఇక రాష్ట్రలో ఏమి పట్టించు కుంటారు అని ప్రశ్నినిస్తున్నాం కనీసం హైదరాబాద్ లో ఉండి అయినా గుంతలు పడ్డ రోడ్లకు మార్మతులు చేపట్టాలని సంబందించిన అధికారులకు ఆదేశాల ఇవ్వాలి కానీ నియోజకవర్గన్ని గాలి వదిలివేసిన ట్టు కనబడుతుంది గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ప్రమాదాలకు గురి అయితే ఎవరు బాధ్యత వహించాలని అడుగుతున్నాం కనీసం ఇప్పటి కైన ప్రజల ఇబ్బందులను మంత్రి పట్టించుకోని గుంతలు పడ్డ రోడ్లకు వెంటనే మార్మతులు చేయి%శీ%చాలని కోరుతున్నాం లేకుంటే ప్రజల పక్షాన నిలపడి బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తాము అని తెలుపుతున్నాం




## హలో మాల - చలో ఢిల్లీ

### రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 06 : జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ గారికి పూలమాల వేసి సిరిసిల్లా ప్రెస్ భవనంలో, ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు. జిల్లా ఇంచార్జ్ మేడి అంజయ్య , జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్ మూలే, వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ కిరణ్, సిరిసిల్లా జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల రాజ్ కుమార్, జిల్లా నాయకులు జంగం. నరేష్, బందెల సదానందం, చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు, నీరటి నరేష్, బండ శ్రీనివాస్ సంటి. ఏలీయా ఎడ్ల. తిరుపతి దేవానందం, ఎల్లారెడ్డిపేట మండల నాయకులు లింగాల దాసూ, రెడ్డి. సురేష్ సిరిసిల్లా మండల నాయకులు రెడ్డిమల్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు




వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా నవంబర్ 6 : (జడ్చర్ల )సైబర్ జాగృక్ దివాస్ సైబర్ నేరాలపై గురువారం జడ్చర్ల మండలం మార్కెట్ యార్డులో అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జానకి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు. ముఖ్యంగా వంటి మోసపూరిత పద్ధతుల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నట్లు వివరించారు. డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలు, బ్యాంకింగ్ సంబంధిత సైబర్ నేరాల గురించి కూడా వివరిస్తూ, మోసపూరిత ఫోన్లు వచ్చిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేసి లేదా వాట్సప్ 8712672222 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.మరియు ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలందరికీ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏ మోసపూరిత లింక్‌లను నమ్మవద్దని పేర్కొన్నారు.